18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 13 ఏప్రిల్ 2025 | పేజీలు 11


## వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయం వెనుక వైపు గల వసంతోత్సవ మండపంలో గత మూడురోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన సాలకట్ల వసంతోత్సవాలు శనివారం కన్నులపండుగగా ముగిశాయి. తొలిరోజు,




రెండవరోజు శ్రీ మలయప్ప స్వామి వారు తన ఉభయ దేవేరులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొనగా చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పతో పాటు సీతా రామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామివారు. శ్రీరుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు వసంతోత్సవ సేవలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి

మిగతా 8లో

## రోజుకు లక్షల్లో జరుగుతున్న వ్యాపారం

రవాణాకు సూళ్లూరుపేట నుంచి ప్రత్యేక లారీలు



- సూళ్లూరుపేట, నాయుడుపేట నుంచి నెల్లూరుకు ఎగుమతి
- నిద్ర నటిస్తున్న టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ అధికారులు
- చెలరేగిపోతున్న రేషన్ బియ్యం మాఫియా
- పేదలకు ఉచితంగా పంపిణీ చేసే బియ్యాన్ని
- దళారులు కిలో రూ.12కి కొనుగోలుచేసి మిల్లర్లకు రూ.35కి విక్రయిస్తున్న వైనం
- నెలనెల మామూళ్లలో రెవెన్యూ అధికారులు

# రేషన్ మాఫియా

రేషన్ మాఫియాకి సూళ్లూరుపేట పెట్టింది పేరు. ఎన్ని చర్యలు తీసుకొంటున్నా ప్రతీ రోజు రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతూనే ఉన్నది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో అక్రమ బియ్యం వ్యాపారం మూడు పూలు, ఆరు కాయలుగా సాగుతోంది.

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట, నాయుడుపేట, తడ, దొరవారి సత్రం, ఓజిలి మండలాల్లో పీడీఎస్ రేషన్ బియ్యం మాఫియాకు ఎదురేలేకుండా పోతోంది. అక్రమ మార్గంలో కోట్ల రూపాయల సంపాదించినందుకు రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను ఎంచుకున్నారు. గతంలో రేషన్ బియ్యం స్మగ్లర్లపై పీడీ యాక్ట్ నమోదు చేసే వారు. ఇప్పుడు రెవెన్యూ, పోలీసులు సైతం పట్టించు కోకపోవడంతో దందారాయుళ్ల ఆడిందేఆట, పాడిందే పాటగా సాగుతోంది. ఎన్నిసార్లు దాడులు చేసి కేసులు నమోదు చేసినా, రేషన్ బియ్యం అక్రమ రవాణాకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. అధికారులకు మామూళ్లు అలవాటు చేసి, అక్రమార్కులు బరితెగించి ప్రవర్తిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పట్టాయి. చౌక బియ్యం రుచి మరిగిన కొందరు అక్రమార్కులు అడ్డదారిలో రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు.

### నిత్యం టన్నుల కొద్దీ రవాణా...

నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ, దొరవారి సత్రం, ఓజిలి తదితర మండలాల నుంచి నిత్యం రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది. రోజుకు లారీలో టన్నులు కొద్ది

మిగతా 8లో

### జమిలి ఎన్నికలతో

## ప్రాంతీయ పార్టీలకు ఏమాత్రం నష్టం లేదు

ఆ వాదనలో పస లేదు

కేంద్రంలో ఎవరికి ఓటు వేయాలో, రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ఓటర్లకు స్పష్టంగా తెలుసు వారి విజ్ఞతను ప్రశ్నించలేం

తరచూ ఎన్నికలు జరుగుతుంటే ప్రభుత్వాలు గట్టి నిర్ణయాలు తీసుకోలేవు

ఏక కాల ఎన్నికలతో దేశానికి ప్రయోజనం

సర్వతోముఖాభివృద్ధికి జమిలి ఎన్నికలు దోహదం

భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో " ఒకే దేశం -ఒకే ఎన్నిక" పై సదస్సు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు నష్టం అనే వాదనలో పసలేదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. లోక్ సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగినా ఎక్కడ ఎవరికి ఓటు వేయాలన్న విచక్షణ ఓటర్లకు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో "ఒకే దేశం-ఒకే ఎన్నిక" అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలి ఎన్నికల వల్ల దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. 2047నాటికి వికసిత్ భారత్

మిగతా 2లో

## ప్రజల సమస్యల పరిష్కారంలో జనసైనికులు ముందుండాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలో జనసేన పార్టీ 18వ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం ప్రారంభించారు. 18వ డివిజన్ జనసేన అధ్యక్షులు ఉదయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. కార్యాలయం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లోనూ త్వరలో జనసేన పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తామన్నారు. జనసేన చీఫ్ పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడమే కాకుండా ప్రజా సమస్యలను త్వరితిగతిన పరిష్కరించేందుకు పార్టీ కార్యాలయాలు దోహదం చేస్తాయన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జనసైనికులు ముందుండాలని ఆయన కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జనసేన వారధిగా సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ అయ్యంగార్ బాలసుబ్రమణ్యం, కార్పోరేటర్



ఎస్కే బాబు, రాజారెడ్డి, జానకి రామి రెడ్డి, మురళీ, ధన, ప్రభాకర్, కెఎంకే లోకేష్, పూసా మాధవ రావు, రాజేష్ ఆచ్చారి, బాబ్జీ, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆముదాల వెంకటేష్, అక్బర్, మునస్వామి పాల్గొన్నారు.

## ఎంజీఎం యాజమాన్యమా.. మజాకా..

ప్రభుత్వం వేసిన తారు రోడ్డు తవ్వకం

రెండు వైపులా గేట్లు ఏర్పాటు.. ఏ క్షణమైనా రోడ్డు మూసివేత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం యాజమాన్యం అక్రమాలు, కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. తొట్టంబేడు పంచాయితీ చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీ. క్వారీలు. కషర్లు నుండి గొడ్డేరు భూములు కబ్జా వరకు తప్పుడు పద్ధతులు ద్వారా రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేసి పక్కా ప్రణాళికతో ప్రభుత్వ ఆస్తులు కాజేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. కోర్టులు. ప్రభుత్వం. రాజకీయ నాయకులు. ప్రజా ప్రతినిధుల లను తన కులం అహంకారంతో డబ్బు మదంతో లోబర్చుకుని ప్రభుత్వ భూములతో వ్యాపారం మొదలు పెడతాడు. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి సాయిబాబా గుడికి వెళ్లే మార్గం మధ్యలో గల రోడ్డు దశాబ్దాలు కాలంగా అన్ని వర్గాలు ప్రజలకు వాహన దారులకు అనుకూలంగా ఉంది. వివిధ కోర్టులలో వివాదంలో కూడా ఉన్నది. అయితే దానికి ప్రభుత్వ అధికారులు పంచాయతి రాజ్ నిధులతో తారు రోడ్డు వేశారు. ఈ రోడ్డు తమది అంటూ శ్రీకాళహస్తి ఎంజిఎం యాజమాన్యం రోడ్డును తవ్వేసి ఆ రోడ్డులో ఉన్న తారు కంకరని ప్రభుత్వ ఆసుపత్రి వెనక గోడ కింద ఉన్న ఎంజీఎం స్కూల్‌కి వెళ్లే దారిలో రోడ్డు

మిగతా 2లో



## ఇంటర్ ఫలితాల్లో జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ బాలికల ప్రభంజనం

### వంద శాతం ఉత్తీర్ణత

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల చౌడేపల్లి ఇంటర్మీడియట్ ఫలితాల ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ఫలితాల రెండవ సంవత్సరం ఎంపీసీ, సీఈసీ రెండు గ్రూపులలో వందకు వందశాతం ఫలితాలు సాధించినందుకు బస్టాండ్ కూడలిలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.



సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు సాధించిన అధ్యాపక బృందమునకు, విద్యార్థులకు పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్ శుభాభినందనలు తెలిపారు. వంద శాతం సాధించడానికి అధ్యాపక బృందం కృషి చాలా ప్రశంసనీయమని స్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ నాగరాజ రెడ్డి తెలియజేశారు. ఈయన మాట్లాడుతూ ఎంపీసీలో అత్యధిక మార్పులు బి రజిని 907 ,అమృత వర్షిని 902, కే చంద్రిక 811, ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించారని తెలియజేశారు. మొదటి సంవత్సరం సీఈసీలో 70 శాతం, ఎంపీసీలో 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు ఎం.రెడ్డమ్మ 407 సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, రమణప్ప, సుదర్శన్, సోమశేఖర్, రాజన్న, విజయలక్ష్మి, త్రిలోక్‌నాథ్ రెడ్డి, మురళి, ఈశ్వర్, సుధాకర్, శ్రీనివాసన్, మునిరత్నం, శివ ప్రసాద్, ఆనంద్, సుబ్రహ్మణ్యం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే యన్.వెంకటే గౌడ జన్మదిన వేడుకలు

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట పలమనేరు నియోజకవర్గం వై.యస్.ఆర్.సిపి మాజీఎమ్మెల్యే డాక్టర్ యన్.వెంకటే గౌడ జన్మదిన వేడుకలు శనివారం వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలో పి.యన్.కె నగర్లో వారి స్వగృహంలో బాణాసంచ పేల్చి, కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



భవిష్యత్తులో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గెలిచి మంత్రిగా రావాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజు అన్నారు. అదేవిధంగా యన్.వి.జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారుగా 15 సంవత్సరాల నుండి నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు నోట పుస్తకాలు కానీ ఫ్యాడ్లు కాని అందజేస్తూ ఎప్పుడు సేవా కార్యక్రమంలో మునిగిపోయే పలమనేరు వైకాపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గారికి మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాతి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి వారి ఉత్సవాలలో మాధవరెడ్డి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మోదుగులపల్లి పంచాయితీ బడిగిరెడ్డి పల్లి నాయకులు గ్రామస్తుల ఆహ్వానం మేరకు స్థానిక పెద్దచెరువు మొరవు లో ఆంజనేయ స్వామి వారి ఉత్స వాల్లో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు మాధవ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్ భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ జనసేన మండల ఉపాధ్యక్షులు సుబ్బు నాయకులు మణి ఎస్ ఎల్ వి శంకర రాఘవ చంద్ర, మాసేన్న ఆర్ సి బాలాజీ హరి నరసింహులు రమణ పాల్గొన్నారు.



## ఏపీఆర్జేసీలో మెరిసిన ఆణిముత్యం భరత్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ కుటుంబంలో జన్మించి, చదువునే ధ్యాసగా ఎంచుకుని రాష్ట్రంలోనే రెండవ ర్యాంకు సాధించి మండలానికి గుర్తింపు తెచ్చిన భరత్‌ను పలువురు అభినందించారు.



వెదురుకుప్పం మండలం గుంతల చేను గ్రామానికి చెందిన తులసి రామకృష్ణారెడ్డి దంపతుల కుమారుడు. భరత్ తల్లి దండ్రులు వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. పదవ తరగతి వరకు వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఇంటర్మీడియట్ అన్నమయ్య జిల్లా గ్యారంపల్లిలోని ఏపీఆర్జేసీలో ఎంఇసి గ్రూపు చదివాడు. శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గ్యారంపల్లి కళాశాలకు ఫస్ట్ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు భరత్ సాధించడం పట్ల మండలంలోని పలువురు అభినందించారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తులకు అవకాశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎస్సీ కార్పోరేషన్ రుణాల కొరకు ఈనెల 14 నుంచి ఆన్లైన్ నందు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని ఎస్సీ కార్పొరేషన్ ఈడి తిరుపతియు. చెన్నయ్య పేర్కొన్నారు. వివిధ పథకాలకు సంబంధించి షెడ్యూల్డ్ కులానికి చెందిన వారు AP-OBMMS పోర్టల్‌లో ఈనెల 14 నుంచి మే 10లోగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేసారు. పరిశ్రమల సేవా వ్యాపారం, రవాణా రంగం, వ్యవసాయ రంగాలకు సంబంధించి జిల్లాలో 1267 మందికి మొత్తం యూనిట్ల విలువ రూ.5289.90 లక్షలు, అందులో సబ్సీడీ రూ.2088.64లక్షలు, బ్యాంకు లోన్ రూ.2936.77లక్షలు, లబ్దిదారుని వాటాగా రూ. 264.50 లక్షలు ఉంటుందని తెలిపారు. మండల, మున్సిపల్ జిల్లా కమిటీల స్థాయిలో నిబంధనలు, లక్ష్యం మేరకు ఎంపిక ఉంటుందన్నారు.

## శ్రీకాళహస్తి ఎంజీఎం యాజమాన్యమా.. మజాకా..

(మొదటిపేజీ తరువాయి)



వేసుకోవడం జరిగింది. ఆ రోడ్డుకు రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేసి ఈ తారు రోడ్డు. ఈ భూమి ఎంజీఎం సంస్థలది. ఎవరైనా ప్రవేశిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసులు అంటించారు. ఇంత వరకు బాగానే ఉన్నా శ్రీకాళహస్తి 100పడకలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఇదో చక్కని మధ్య రోడ్డు మార్గం ఈ రోడ్డుని మూసి వేస్తే ఎప్పుడైనా శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ జామ్ అయినప్పుడు అంబులెన్స్ సర్వీసులు. ప్రమాదం కేసులు. ఈ రోడ్డు గుండా ప్రభుత్వ ఆసుపత్రికి సులభంగా చేరుకుంటాయి. అంతేకాక ఈ రోడ్డు మార్గం ద్వారానే ప్రభుత్వ మహిళలు కాలేజీ. పురుషులు కాలేజీలు పిచ్చాటూరు మార్గం. వరదయ్య పాలెం మార్గం ద్వారా వచ్చే విద్యార్థులకు అనువుగా ఉంటుంది. ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా పతినిధులు. రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వం వేసిన తారు రోడ్డు నువ్వు కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రతి స్థలం దగ్గర ఎంజీఎం యాజమాన్యం వింత పోకడలు అవలంబిస్తూ ప్రతిసారి స్థానిక రాజకీయాన్ని తన జాగీరుల ఉపయోగించుకుంటారు. వారు చెప్పే మాటలకు చేసి పనులకు ఏమాత్రం పొంతన ఉండదు. వాస్తవాలు పరిశీలించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు మేధావులు కోరుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి ప్రభుత్వ రోడ్డును కాపాడాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ఏమాత్రం నష్టం లేదు






(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యాన్ని సాధించాలంటే దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై, అభివృద్ధిపై నూటికి నూరు శాతం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. జమిలి ఎన్నికల వల్ల సమయము, వనరులు ఆదా అవుతాయని, పరిపాలనపై, అభివృద్ధిపై నూటికి నూరు శాతం దృష్టి పెట్టడానికి వీలవుతుందని చెప్పారు. "పదే పదే ఎన్నికలు నిర్వహించడం వల్ల దీర్ఘకాలికంగా దేశానికి, రాష్ట్రాలకు మేలు చేకూర్చే గట్టినిర్ణయాలను తీసుకోవడానికి వీలవదు. ఏదైనా గట్టి నిర్ణయం తీసుకుంటే రాబోయే ఎన్నికలో వ్యతిరేకత వస్తుందేమో అని వెనకడగు వేయాల్సి వస్తుంది. ప్రతిసారీ ఎన్నికలు నిర్వహిస్తుండడం వల్ల ఎన్నికల నియమావళి కారణంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి కూడా వీలవదు. సంక్షేమ పథకాల అమలులో అవరోధాలు ఏర్పడతాయి. దీనివల్ల పేదలు నష్టపోతారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ సిబ్బందిని ఎన్నికల విధులకు పంపించడం వల్ల వారి వారి రోజువారీ విధుల్లో అవాంతరాలు ఏర్పడి అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుంది. దేశంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉండడం వల్ల పార్టీలు, నేతలు, శాసనసభ సభ్యులు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ శక్తియుక్తులన్నింటినీ వచ్చే ఎన్నికల్లో గెలవడంపైనే దృష్టి పెడతాయి తప్పించి పరిపాలనపై కాదు." అని వెంకయ్య నాయుడు చెప్పారు.

జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ముప్పు అన్న వాదన సరికాదు అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. " ఏకకాల ఎన్నికల ఆలోచన ఇప్పటిది కాదు. ఎప్పటినుంచో ఉన్నదే. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో అమలు చేసినదే. కొంత మంది, ముఖ్యంగా కొన్ని రాజకీయ పార్టీలు, రాజకీయ కారణాలతో జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. కొన్ని పార్టీలు 'ఒకే దేశం – ఒకే ఎన్నిక'ను ప్రాంతీయ పార్టీలకు ముప్పు అంటూ తప్పుగా భాష్యం చెబుతూ ప్రచారం చేస్తున్నాయి. మన మొట్టమొదటి ప్రధానమంత్రి నెహ్రూ హయాంలో 1952,1957,1962లో, ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1967లో ఏకకాల ఎన్నికలు జరిగాయి. అంటే కేంద్రానికి, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. మన దేశంలో జరిగిన ఎన్నికలను స్థూలంగా గమనిస్తే గతంలో జమిలి ఎన్నికలు జరిగినప్పుడు కేంద్రంలో ఒకే పార్టీ దీర్ఘకాలం పాటు అధికారంలో ఉన్నా ప్రాంతీయ పార్టీలు లేదా విపక్ష పార్టీలు స్పష్టమైన ఆధిక్యంతో గెలిచినట్లు స్పష్టమవుతుందని చెప్పారు. "1957లో కేంద్రంలో జవహర్ లాల్ నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు. అప్పుడు జరిగిన ఏకకాల ఎన్నికల్లో కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా వామపక్ష ప్రభుత్వం ఏర్పడింది. 1967లోనూ కేరళలో వామపక్ష ప్రభుత్వం గెలిచింది. అదే సంవత్సరం తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే అధికారాన్ని కైవసం చేసుకుంది. 1984 సాధారణ ఎన్నికల్లో కేంద్రంలో రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ 400కు పైగా స్థానాల్లో గెలిచి విజయాన్ని సాధించింది. కొద్ది నెలల తర్వాత 1985 మార్చిలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో నందమూరి తారకరామారావు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది. 1985లోనే కర్ణాటక శాసనసభకు నిర్వహించిన ఎన్నికల్లో రామకృష్ణ హెగ్డే నేతృత్వంలోని జనతాపార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ శాసనసభకు ఇటీవల– అంటే 2023 నవంబరు 30న నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కొద్ది నెలల తర్వాత నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో భాజపా రాష్ట్రంలో 8 లోక్ సభ స్థానాలు గెల్చుకుందని ఏపి ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఫలితాలు వచ్చాయో సోదాహరణంగా వివరించారు. ఈ అంశాలన్నింటినీ దృష్ట్యా జాతీయ ప్రయోజనాలను, సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏకకాల ఎన్నికలపై రాజకీయ పార్టీలు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు కట్టాకి ఆహ్వానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కెఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్టా సుధాకర్ రెడ్డి కి మేనకూరు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు శనివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడారు. భావి భారత పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష, అంటరానితనం,లను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలన్నారు. మేనకూరులో ప్రతి వేట ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జరిగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలకు తనను ఆహ్వానించిన మేనకూరు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనకూర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు అంకయ్య, చంద్ర, హనుమంతు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ సెకండియర్‌లో 94శాతం ఉత్తీర్ణత

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఎస్సీ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం ఇంటర్‌లో 90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులను, జూనియర్ లెక్చరర్లను కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల నందు 90శాతం, రెండో సంవత్సరం ఫలితాల నందు 94శాతం రావడం చాలా హర్షించదగ్గ విషయమని ప్రిన్సిపాల్ తెలియజేశారు. అనంతరం బాణసంచా, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వెంకట సాయి 927 మార్కులు సాధించాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధన, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## నిడుగుర్తి గొల్లపాలెంలో పోషణ్ పక్వాడ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నిడిగుర్తి గొల్లపాలెం అంగన్వాడీ సెంటర్ నందు శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు 1000 రోజుల సంరక్షణ గురించి, లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకునే విధానం, ఆరోగ్యకరమైన జీవన శైలి, పెరటి తోటలు పెంపకం మొదలగు అంశాలను గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, స్కూల్ టీచర్ కృష్ణసార్, అంగన్వాడీ కార్యకర్తలు కోటమ్మ, కృష్ణవేణి, జ్యోతి, మంజుల, అరుణ, హేమలత, తల్లులు పాల్గొన్నారు.



## ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బాలికలదే హవా

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కళాశాల విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ బాల సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో అత్యధిక మార్కులు సాధించారని వీరిలో ఎంపీసీ గ్రూప్ నందు యామిని 1000 మార్కులు గాను 974మార్కులు బైపీసీ గ్రూప్ నందు విద్యార్థిని తనుశ్రీ 1000 మార్కులు గాను 951 మార్కులు అలాగే సీఈసీ విద్యార్థిని స్రవంతి 835 మార్కులు అలాగే ఈటి ఒకేషనల్ కోర్సు నందు శ్రీ తరుణ్ 933 మార్కులతో మంచి ఫలితాలు సాధించారని, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు చిత్తూరు మండలం కట్టమించికి చెందిన షణ్ముగం(43) ద్విచక్ర వాహనంలో ఒడ్డుపల్లికి తమ అత్త ఇంటికి శుక్రవారం రాత్రి చిత్తూరు నుంచి ద్విచక వాహనంలో బయలుదేరాడు. మార్గం మధ్యలో 49 కొత్తపల్లి మిట్ట చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో షణ్ముగం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.



## నరసింహ స్వామి క్షేత్రంలో మరుగుదొడ్లు ప్రారంభం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కలవకొండ క్షేత్రంలో స్వయంభుగా వెలసియున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ప్రాంగణంలో రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో సుమారు 7లక్షల రూపాయల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు ఆరు గదులతో మరుగుదొడ్లను నిర్మించారు. శనివారం ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయ ఈఓ ముసునూరి రవికృష్ణ, వేద పండితులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు.



ట్రస్ట్ వ్యవస్థాప కులు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ భగవంతునికి సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు.భక్తుల సౌకర్యార్థం ట్రస్ట్ తరఫున మరుగుదొడ్లను నిర్మించడం జరిగిందని, దేవస్థానానికి మా సేవలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత యరటపల్లి జానకిరామిరెడ్డి, ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి మండల కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, ఉడత శ్రీనివాసులు, బాబు, ప్రజేంద్రారెడ్డి, నెల్లూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అరవపాలెం ప్రభుత్వ కళాశాలలో సత్తా చాటిన విద్యార్థులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చిట్టమూరు మండలం, అరవపాలెం శ్రీసన్నారెడ్డి బాల కృష్ణారెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. సీనియర్ బైపిసి,ఎంపీసీలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, జూనియర్ బైపీసీలో ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది పాసై 71.4శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎ ప్రభావతి తెలిపారు.సీనియర్ ఇంటర్లో 764 మార్కులతో సఫీక కళాశాల టాపర్ గా నిలవగా, కె.పూజిత 757 మార్కులు,ఎస్కే షాహిన 711 మార్కులు సాధించారు.సీనియర్ ఎంపీసీలో అనూష 763 మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీలో ఈశ్వరమ్మ 365 మార్కులతో టాపర్‌గా నిలవగా, యాస్మిన్ 343,జాకీర 342 మార్కులు సాధించారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన మార్కులు, ఫలితాలు సాధించడంపై స్థానిక ఉపాధ్యాయులు, ఎంఈఓలు విద్యార్థులను అభినందించారు.





## శ్రీవారిని దర్శించుకున్న సినీ కథానాయకుడు రోషన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని సినీ కథానాయకుడు రోషన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల రోషన్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జనవరిలో శ్రీవారిని దర్శించుకోవాలని అనుకున్నానని హనుమాన్ జయంతి రోజు స్వామి వారి దర్శన భాగ్యం కలగటం ఆనందంగా ఉందన్నారు. చాంపియన్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందు రానున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ 50 శాతం పూర్తి అయ్యిందన్నారు.




## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామివారి విరామ సమయంలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, టీడీపీ ఎమ్మెల్యేలు బండారు సత్య నారాయణ, మురళీమోహన్‌లు వేర్వేరుగా స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.







## టీడీపీ సభ్యత్వం అంటే ఓ గౌరవం : చెంచురామయ్య

### రెండో రోజు తెదేపా సభ్యత్వ కార్డులు పంపిణీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం అంటే ఓ గౌరవమని ఆపార్టీ బీసీ సెల్ చిట్టమూరు మండల అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి అన్నారు. ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టిడిపి కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన కార్డులను రెండో రోజు శుక్రవారం మండలంలోని ఎల్లసిరి పంచాయతీ పరిధిలో పలువురుకి అందజేశారు. గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న కార్యక్రమానికి స్థానికుల నుండి పెద్ద ఎత్తున మద్దతు రావడంపై హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వాలను ఆన్లైన్లో నమోదు చేసి,రెండేళ్ల కాల పరిమితో కూడిన నమోదు కార్డులను సభ్యత్వం తీసుకున్న వారికి అందజేయడం జరుగిందన్నారు. అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి, ప్రణాళికాబద్ధంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టామన్న కాపులూరు చెంచురామయ్య ఆచారి స్థానిక శాసనసభ్యులు సహకారంతో నాడు పంచాయితీలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంతోనే స్థానికుల నుండి పెద్ద ఎత్తున మద్దతు కూడగట్టగలిగామన్నారు. గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు మండల స్థాయి రికార్డులను బ్రేక్ చేసేలా సభ్యత్వాలు నమోదయ్యాయని, ఓటర్లలో దాదాపు మూడో వంతు మంది తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్నారన్నారు. పేదల పక్షపాతిగా, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పంచాయితీని అభివృద్ధిలో మరింత పరుగులు పెట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుండుబోయిన రామయ్య, వాటంభేటీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గడిచిన కొన్ని సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు సంఘం నాయకులు వినతులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుపతి శాసన సభ్యునిగా ఎన్నికైన ఆరణి శ్రీనివాసులుకి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు కురుబ సంఘం నాయకులు వినతులు ఇచ్చారు. ఈ క్రమంలో తిరుపతి నగర పరిధిలోని బస్టాండ్ కూడలి( పూర్ణకుంభం సర్కిల్) వద్ద శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంలో శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు పూజ చేయడం చాలా సంతోషదాయకమన్నారుభక్త కనకదాస భక్తి భావాలను,అనేక రచనలను, గేయాలను రచించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తన గాత్రంతో పాటలు,పద్యాలతో ఊరూరు తిరిగి ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టే విధంగా కళాత్మక గానాలను ఆలపించారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును విగ్రహ సాధన కమిటీ సభ్యులు కురుబ సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు,తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో తిరుమల తిరుపతి కురుబ సంఘం నాయకులు గుండ్లూరు శ్రీనివాసులు, రెడ్డి కుమార్ గౌడ్, రిటైర్డ్ డీఎస్పీ పోతప్ప, డి.వి.రమణ, రఘురామ్, వెంకటప్ప, శ్యామంతుల రమణ, శంకరయ్య, హరినాథ్, మద్దిగిరి నాగ సుబ్బయ్య, చెర్లోపల్లి మల్లయ్య, రెడ్డిశేఖర్, డి.పోతయ్య, ఆవుల రవీంద్ర, పోతాని సుధాకర్, ఆవుల మల్లికార్జున, టి.రవీంద్ర, బి. శ్రీనివాసులు, కె.రామాంజులు, బిల్లా మహేంద్ర, విగ్రహ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతిలో వంగవీటి మోహనరంగా విగ్రహం నెలకొల్పాలి : ఆర్కాట్ కృష్ణప్రసాద్

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** తిరుపతిలో ప్రజా నేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను రాధా-రంగా మిత్రమండలి అధ్యక్షుడు



ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యుడు అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని,అయన పేదలకోసం ఇళ్ల పట్టాలకోసం చేపట్టిన అమరణనిరాహారదీక్ష చేస్తున్న సమయంలో దుండగుల చేతులో హత్య గావించబడటం అప్పట్లో దేశం మొత్తం కన్నీటితో నివాళులు అర్పించిందని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని విగ్రహం తిరుపతి నెలకొల్పేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, బెల్లంకొండ సురేష్, బత్తిన మధుబాబు, కె.ఎన్. ప్రసాద్, ఆముదాల వెంకటేష్, కె.సి.లోకేష్, శేషాద్రి, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ టాపర్‌గా పిఎస్ఎన్ శ్రీ వివేకానంద




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఇంటర్ మీడియట్ బోర్డ్ శనివారం విడుదల చేసిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నగరం లోని మురుగానిపల్లి నందు గల పి ఎస్ఎన్ శ్రీ వివేకానంద ద్వితీయ సంవత్సరం విద్యార్థి నికిత 990 మార్కులు సాధించి టౌన్ టాపర్గా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి తెలిపారు. మొదటి ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో జహీత రాజ్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించగా రవలిక 465, రోషిని 464, లక్ష్మీ ప్రసన్న 464, దీక్షిత్ కుమార్ 464, సాయి తోషిత్ 464, నక్షత్ర 463, జ్యోతిష్ 463, ప్రవలిక 462, జ్ఞాన దీపిక 462, గిరిధర్ 462, హరికృష్ణ 462, సారిక నల్లని 461, జీవిత 461, భువనేష్ 461, గీతిక 460, ప్రవీణ్ 460, గణేష్ 460, జీవన్ సాయి 460, మోక్షిత్ రెడ్డి 459, హర్షిత రెడ్డి 459, మోక్షిత 459, యశ్విని 458, విష్ణు మోహన్ 458, సర్వేశ్వరి 459 మార్కులు సాధించారని, బైపీసీ విభాగంలో పూర్ణిమ 404, వరుణ్ సందేశ్ 396 సీఈసీ విభాగంలో దీప 426, సంజయ్ 423, తేజ 401 మార్కులు సాధించగా అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఎంపీసీ విభాగంలో నికిత 990, సాహిత్989, వాసవి 989 ఐశ్వర్య 987 లిఖిత 987, ప్రశాంతి 986, మహిత కీర్తి 986, పల్లవి 985, వినీత్ 985, ఆశ్రిత 984, మోనిష్ 984, నరేంద్ర తేజేష్ 984, కుశాల్ 84, తేజ 984, లిఖిత 983, మహాలక్ష్మి 982, హాసిని 982, రెడ్డి చార్విత 981, రోషిత రెడ్డి 981, కుప్పం పవన్ కళ్యాణ్ 981, కుసుమ 981, ఉష్రశ్రీ 981, పద్మశ్రీ 980, దివ్యశ్రీ 980, రంగనాథ వంశీ క్రిష్ 980 మార్కులు సాధించారని, బైపిసి విభాగంలో రేష్మ 1000 మార్కులకు గాను 960 మార్కులు సాధించగా, జ్యోతిక 949 మార్కులు సాధించారని, సీఈసీ విభాగంలో పూర్ణిమ 962, వనష్మ 959 మార్కులు సాధించారని, తమ కళాశాల విద్యార్థులు 900 కు పైగా 327 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి అభినందనలు తెలిపారు.

## ఎస్వీ అన్నదాన ట్రస్టుకు రూ.1 కోటి విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** వైజాగ్‌కు చెందిన మైత్రి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస రావు శనివారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## తుంబురు తీర్థ ముక్కోటి.తీర్థ స్నానమాచరించిన 14,500 మందికి పైగా భక్తులు

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థ ముక్కోటిలో దాదాపు 14,500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 11న సుమారు 3,500 మంది, ఏప్రిల్ 12న 11వేల మంది భక్తులు తీర్థ స్నానం ఆచరించారు.

**టీటీడీ విస్తృత ఏర్పాట్లు :** టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 5 గంటల నుండి నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించలేదు. పాప వినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రేడియో మరియు బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరాయంగా ప్రకటనలు చేశారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తుంబురు తీర్థం, పాపావినాశనం వద్ద పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవలందించేందుకు అంబులెన్స్‌లను, పారామెడికల్ సిబ్బందిని అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. మరోవైపు టీటీడీ భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. టీటీడీ కల్పించిన అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. టీటీడీ చేసిన ఏర్పాట్లను డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, వైద్య అధికారి డాక్టర్ కుసుమ కుమారి, తదితరులు పర్యవేక్షించారు.

## నేటి నుంచి శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలాస్థాన ఎల్లమ్మ దేవస్థానం నందు ఆదివారం నుంచి మంగళవారం వరకు మూడు రోజులుపాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డిఆలయ ఈవోకే.మమతసంయుక్తంగా తెలిపారు. అనంతరంవారు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 7గంటలకు ఉంజలిసేవ కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు రూ.516లు చెల్లించి పూజలో పాల్గొనవచ్చుమని అన్నారు. ఈ లక్ష కుంకుమార్చన పాల్గొనే భక్తులకు పసుపుకుంకుమ, పసుపు దారం, గాజులు, జాకెట్టు,శ్రీ లక్ష్మీదేవి ఫోటో, ప్రసాదము



సమర్పిస్తారని ఆలయ ఈవో కే. మమత తెలిపారు. ఆలయంలో జరుగు లక్ష కుంకుమ అర్చనకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకుని అమ్మవారి కృపకుపాత్రులు కావాలని తెలిపారు.

## మొక్కు తీర్చుకున్న జనసేన శ్రీకాళహస్తి ఇంఛార్జి వినుత కోటా

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల సింగపూర్‌లో అగ్ని ప్రమాదంలో గాయపడిన సమయంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా తిరుమల జపాలీలో వెలసిన స్వయంభు శ్రీ. ఆంజనేయ స్వామి వారికి మొక్కుకున్నారు. మార్క్ శంకర్ క్షేమంగా కొలుకుంటే 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటామని. మార్క్ శంకర్ క్షేమంగా కోలుకోవడంతో శనివారం నాయకులు, జనసైనికులు, వీర మహిళలతో కలిసి తిరుమల జపాలిలో వెలసిన ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని, 108 కొబ్బరి కాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు తీర్చుకున్నారు. అలానే ప్రతి రోజు పూర్తిగా కోలుకునే వరకు . పవన్ కళ్యాణ్ పేరిట, మార్క్ శంకర్ పేరిట అర్చన చేయించాలని పండితులకు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యుల గోత్ర నామాలు రాసి ఇచ్చి పూజలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, రవి కుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, సురేష్, ఉదయ్, దుమ్ము రాయల్ పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా కళాశాల విద్యార్థులు : కళాశాల కరస్పాండెంట్ నవీన్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఇంటర్ ఇడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ నవీన్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బైపిసి ద్వితీయ సంవత్సరం రోహిత్ 961,, ఒకేషనల్ కోర్సులు చందన 957, ఇందు 947, లక్షిత 946, హాసిని 946, ఇంటర్ ఒకేషనల్ మొదటి సంవత్సరం ఫలితాల్లో వైష్ణవి 474, చామంతి 460, నదియ 459, హారిక 458, విగ్నేశ్వరం 455 ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 36 మంది విద్యార్థులు 75% పైగా మొదటి సంవత్సరం విద్యార్థులు మార్కులు సాధించిన విద్యార్థులు 36 మంది, సంవత్సరం ఫలితాల్లో



57 మంది విద్యార్థులు 60 శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తం మార్కులు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులకు కరస్పాండెంట్ నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.



## అధికారులు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాను

### – అంగన్ వాడీ హెల్పర్ లు నియామకంలో ఎమ్మెల్యే ఆదిమూలం
### – 8 మంది హెల్పర్లకు ఎమ్మెల్యే చే నియామక పత్రాలు పంపిణీ

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:** నిక్కచ్చిగా పనిచేసే అధికారులు ఎవ్వరికీ భయపడాల్సిన పని లేదని.. అలాంటి అధికారుల పక్షాన తాను గట్టిగా నిలబడతానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యవేడు, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 8 మంది అంగన్వాడి హెల్పర్లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ అంగన్వాడి ఆయా పోస్టులు నియామకం పారదర్శకంగా జరిగిందన్నారు. పోస్టులు పొందిన వారి నుండి ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దని.. తన పేరు చెప్పి డబ్బులు అడిగిన ఇవ్వద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ క్రమంలో అధికారులకు ఎవరైనా ఫోన్ చేసి బెదిరింపులకు పాటుపడితే భయపడద్దని.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే ఉన్నతాధికారులు ద్వారా సమస్యను పరిష్కరిస్తానని.. ఎమ్మెల్యే భరోసా కల్పించారు. తనను ఎన్నికలలో ఓడించాలని కుట్రలు చేసిన వారే తనపై కుయుక్తులు పన్నుతున్నారని.. అయితే ఇలాంటి కుయుక్తులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ వల్ల.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు పెట్టిన టికెట్ బిక్షతో, మంత్రి నారా లోకేష్ గారు తనకు అందించిన సహకారంతో, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. అనంతరం సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 5 మందికి, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురికి మొత్తం 8 మంది హెల్పర్ పోస్టులకు నియామక పత్రాలను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. చివరగా పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామానికి చెందిన నాగరాజ్ కు సమాచార హక్కు చట్టం జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు, పిచ్చాటూరు సీడీపీఓ లు దేవ కుమారి, శోభారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇళంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్దు రాజు, ఎస్.ఎం సురేష్, మల్లిఖార్జున రెడ్డి, వాసు రెడ్డి, డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేస్తున్నారు

### గోవుల మృతి పై తప్పుడు ప్రచారం చేయడం తగదు..



**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్న్యూస్:** టీటీడీ ప్రతిష్టపై దిగజారుడు విమర్శలు చేస్తూ అప్రతిష్ట పాలు చేయాలని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు భూమన అభినయ రెడ్డి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర యాదవ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహా యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో శాప్ చైర్మన్ రవి నాయుడు మరియు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ రెడ్డి బురద జల్లే కుట్రకు తెరలేపారన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని, శ్రీవారితో పెట్టుకుంటే ఏమి జరుగుతుందో గతంలో చవిచూసారని, ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. ఇంకా కొంతమంది టీటీడీలో అధికారులు భూమన కరుణాకర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, త్వరలోనే వారి భరతం కూడా పడతామన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవుల మృతి వెనుక కుట్ర కోణం దాగి ఉందని, గతంలో ఇక్కడ పనిచేసిన హరినాధ రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డికి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, స్వదేశీ ఆవుల పేరుతో పెద్ద డ్రామాని నడిపారని దానిని త్వరలో బయట పెడతామన్నారు. ఇంకా టీటీడీపై, కూటమి ప్రభుత్వంపై కుట్ర కోణాలు చేయడానికి పూనుకున్నారని రాష్ట్ర ఇంటలిజెన్స్ దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడెక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలను తీసుకువచ్చి గోసాలలో చనిపోయినట్లుగా చూపుతూ భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని, దీనిపై టీటీడీ స్పందించి భూమన కరుణాకర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలన్నారు. అలానే డిప్యూటేషన్ పద్ధతిలో టిటిడి కి వచ్చిన కొంతమంది అధికారులు ఇక్కడే తిష్ట వేసి ఉన్నారని, వారిని త్వరలోనే వారి మాతృ శాఖకు పంపే ప్రయత్నం జరుగుతుందన్నారు. టిటిడిపై నిందారోపనలు చేస్తున్న విషయమై నరసింహా యాదవ్ నేతృత్వంలో టిటిడి చైర్మన్ ను కలిసి చర్చించనున్నమన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ" గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో, టిడిపి జోనల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, సుబ్బు యాదవ్, కొట్టే హేమంత్ రాయల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రూపుల యందు అద్భుత ఫలితాలు సాధించిన ఆర్కే కళాశాల విద్యార్థులు

### – ఆర్ కే కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** ఇంటర్మీడియట్ విద్యా మండలి శనివారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో నగరం లోని రుక్మిణి కృష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపుల యందు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో బైపిసి నందు పూజ 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, జశ్విత 423, ఆశ 419 సాధించారని, ఎంపీసీ విభాగం నందు పూజ శ్రీ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా శ్యామ్ చరణ్ 459,



షాలిని 458, లోకేష్ 458, శేషన్ 452 మార్కులు సాధించారని, ఎం ఈ సి విభాగంలో నాగ గాయత్రి 500 మార్కులకు గాను 488 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా నితిన్ 486, మనోజ్ కుమార్ 485, గౌతమి 485, వార్షిక్ 480 మార్కులు సాధించారని, సీఈసీ విభాగం నందు లావణ్య 500 మార్కులకు గాను 465 మార్కులు సాధించగా, సునీల్ 463, లిఖిత 457 సాధించారని, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను గుణ శ్రీ 989 మార్కులు సాధించగా, ముంతాజ్ మోహాసిన 985, హేమంత్ కుమార్ 977, భావన 973, హేమలత 971, కీర్తిక 971 మార్కులు సాధించగా, ఎం ఈ సి విభాగం నందు పవిత్ర సాయి 1000 మార్కులు సాధించగా, హితేష్ 965, మోహన దుర్గ 960, అంజుమ్ 951 మార్కులు సాధించారని, బైపీసీ విభాగం నందు 1000 మార్కులకు గాను సుమలత 979 మార్కులు సాధించగ, సిద్దిక 969, ఆఫ్రిన్ 965, తనుశ్రీ 923 మార్కులు సాధించారని, ఈ విద్యా సంవత్సరం నుండి తమ కళాశాలలో ఎం బై పి సి గ్రూపుతో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించనున్నామని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బద్రి నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**చౌడేపల్లి రూరల్ మేజర్న్యూస్:** మండలం లోని కాగతి పంచాయతీ కరణం వారి పల్లి వద్ద గల 62 అడుగుల భారీ ఆంజనేయస్వామి ఆల యంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకం అలంకరణ నిర్వహించారు. వివిధ పుష్పాలతో ఆలయం చుట్టూ అలం కరించారు. పగలంతా హనుమాన్ చాలీసా తో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కరణం వారి పల్లి ఆంజనేయస్వామి ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఉభయ దారులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## జనసేనాని విమర్శిస్తే రోడ్డుపై తిరగలేవ్: కరుణాకర్ రెడ్డికి ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి లోని ఎస్వీ గోశాలలో నూరు ఆవులు చనిపోయాయని మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. గత మూడు నెలల్లో వివిధ రకాల అనారోగ్యాల కారణంగా 40 ఆవులు మృతి చెందాయని ఆయన చెప్పారు. శనివారం మధ్యాహ్నం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎస్వీ గోశాలలో 260మంది ఉద్యోగులు గోవుల సంరక్షణ చూసుకుంటున్నారని ఆయన తెలిపారు. శ్రీవారికి ఎంతో ప్రీతిపాత్రమైన గోవుల సంరక్షణను టిటిడి, ఎన్డీఏ ప్రభుత్వం భాద్యతతో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫోటోలను మార్ఫింగ్ చేసి గోశాలలో చనిపోయాని కరుణాకర్ రెడ్డి ఆరోపణలు చేశారని ఆయన తెలిపారు. గోవుల మృతిపై అసత్యాలు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మతాన్ని దాచి పెట్టి కూతురు పెళ్ళి క్రిష్టియన్ సాంప్రదాయంలో నిర్వహించిన కరుణాకర్ రెడ్డికి సనాతన ధర్మం గురించి మాట్లాడే అర్హత ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. పవనానంద స్వామి అంటూ జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వ్యంగ విమర్శలు ఇంకోసారి కరుణాకర్ రెడ్డి చేస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసైనికులు ఆయనను తిరగనివ్వరని హెచ్చరించారు. అన్నప్రసాదాలను కరుణాకర్ రెడ్డికి త్వరలో పంపుతామని తిని బాగున్నాయో లేదో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బాబ్జీ, జీవకోన సుధాకర్, పొటుకూరి ఆనంద్, రాజేష్ ఆచ్చారి, సానె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెండుసార్లు టిటిడి చైర్మన్ గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డికి హిందూ మతం గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అభినయ్ రెడ్డి కూడా కరెంట్ చార్జీల పెంపుపై అసత్యాలతో డ్రామా వేస్తే కేసు పెట్టామని ఆయన గుర్తు చేశారు.

## సామాన్య భక్తుడిలా పీఏసీ-1 తలనీలాలు సమర్పించిన టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ



**తిరుమల, మేజర్ న్యూస్:** టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ తన మొక్కులను తీర్చుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాను పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తాను కోరుకున్న కోరికలు తీరడంతో ఆ శ్రీవారికి తలనీలాలు సమర్పించారు.సామాన్య భక్తుల లాగా శ్రీవారి కల్యాణ కట్టలకు వెళ్లి అక్కడ స్వామివారికి తలనీలాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించిన తర్వాత కళ్యాణకట్టలో భక్తులకు అందుతున్న సేవలు గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట మొత్తం తిరిగి పరిశీలించారు. అక్కడున్న పారిశుద్ధ్య కార్మికుల మేనేజర్ కి పలు సూచనలు సలహాలు చేశారు. తలనీలాలు సమర్పించిన తర్వాత భక్తులు స్నానాలు చేసే ప్రాంతాలలో శుభ్రంగా ఉంచాలని ఎప్పటికప్పుడు నిలిచి ఉన్న నీటిని తీసివేయాలని వారికి సూచించారు.అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే భాను ప్రకాష్



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి రూరల్ మండలం వి ఎన్ ఆర్ పేట ఏ ఏ డబుల్యూ నందు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు ఇటీవల నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దృష్టికి తెచ్చారు. వెంటనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అధికారులు స్పందించి సుమారు రు. 3 లక్షలు ఖర్చు పెట్టి బోర్ వేసి, మోటార్ ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్ ఇప్పించి, పైప్ లైన్ ద్వారా నీటిని అందించి సమస్య ను పరిష్కరించారు. గ్రామస్థులు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## నేడు కోదండరాం స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బొంటు వీధిలో వెలసిన శ్రీ హనుమంత లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, సత్యనారాయణ స్వామి వ్రతం, స్వామివారికి సాయంత్రం కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలన ఏర్పాటు చేశారు.

## బాలికల జూనియర్ కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరంలోని బాలికల జూనియర్ కళాశాలలో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గాయత్రి దేవి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ బైపీసీలో 86% వీరిలో మధుర మీనాక్షి 951 మార్కులు, సీనియర్ బైపీసీలో మీనా 928, అనిత 901, ద్వితీయ సంవత్సరం సీఈసీ లో రోహిత 841, మొదటి సంవత్సరం బైపీసీలో రోహిత 413, లాహిరి 396 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.

## ప్రభుత్వానికి రూ.4,06,081ల ఆదాయం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రెండవ శనివారం సెలవు ఉన్న రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్టర్ వారి కార్యాలయాలకు మినహాయింపు ఇవ్వడంతో శనివారం పుంగనూరు సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం పనిచేసింది. 12 రిజిస్ట్రేషన్లు ఒక మ్యారేజ్ రిజిస్ట్రేషన్ జరిగిందని ప్రభుత్వానికి చలాన రూపంలో 4,06,081 ఆదాయం సమకూరిందని ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ అహ్మద్ బాషా తెలియజేశారు.

## వైభవంగా పౌర్ణమి వేడుకలు, హనుమాన్ జయంతి



**నగరి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని నింద్ర మండలం కూనమరాజుపాలెం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు శనివారం పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు హోమాలు వ్రతాలు అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతి కూడా కావడంతో అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలతో ఘనంగా అలం కరించారు. లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీ నారాయణ మహాహోమం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో శ్రీ గీతా మందిరం ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రూపేష్ క్రిష్ణ ఆచార్యులు విచ్చేసిన భక్తులకు అమ్మవారి కుంకుమ అక్షతలు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు అందరూ భక్తులకు సేవలు అందించారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సత్తా సాధించిన గ్రామీణ విద్యార్థులు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులు గాను 497, 495, 494 సాధించిన ప్రభుత్వ వృత్తివిద్యా కళాశాల విద్యార్థులు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కుప్పం పట్టణంలోని ప్రభుత్వ వృత్తి విద్యార్థుల కళాశాలలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ కళాశాలకు దీటుగా తమ సత్తాను చాటారు. మొదటి సంవత్సరం ఇంటర్ లో ఓ.యే గ్రూపుకు చెందిన అనూష 500 మార్కులుకు గాను 497 సాధించగా, అభినయశ్రీ 495 భవ్య శ్రీ 494 మార్కులు సాధించిన మార్కులతో రాష్ట్రస్థాయిలో తమ సత్తాను చాటారు. అదేవిధంగా రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో 1000 మార్కుల కాను వి.సుస్మిత 976 మార్కులు సాధించగా లలిత రాణి 972, పూజ 970 తబ్బసం 969, సుస్మిత 968 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బిసి హాస్టల్ వార్డెన్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం స్వామి ఆలయంలో వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బొండు వీధిలో వెలసిన శ్రీ హనుమంత లక్ష్మణ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, సత్యనారాయణ స్వామి వ్రతం, స్వామివారికి రాత్రి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన కోదండ రామస్వామి లోకో త్తర రమణి మణియైన సీత దేవికి వేద పండితులు ఆగమన శాశ్వతంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తు మునిస్వామి రెడ్డి ప్రభావతి రెడ్డి, దేవేందర్ రెడ్డి లలిత, లోకనాథం శోభ శ్రీధర్, కృష్ణవేణమ్మ ప్రసాద్ రెడ్డి శ్రీదేవి పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయం విద్యార్థుల విజయకేతనం




**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విజయం జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజో మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేణి 465 నగర ద్వితీయ ర్యాంకు సాధించారని అలాగే రాజశ్రీ 464, పవన్ కుమార్ 463 బైపీసీ నందు జోష్న 426 ఎం ఈ సి విభాగంలో భవ్య శ్రీ 492 స్టేట్ ఫస్ట్ ర్యాంక్, గుణ శ్రీ 486, సీఈసీ నందు సుమంత్ కుమార్ 476, కాసిం అబ్బాస్ 573 అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ నందు సాయి 986, గాయత్రి 983, పవన్ సాయి 979 బైపీసీ నందు సుమిత్ర 962, శిరీష 952 తన్మయి 974 వీరితోపాటు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 950 మార్కుల కంటే ఎక్కువ మార్కులు 67 మంది సాధించారని, 900 పైగా 156 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం 450 పైగా 64 మంది విద్యార్థులు,400 పైగా 153 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజ మూర్తి, డైరెక్టర్ శైలజ మూర్తి అభినందించారు.

## కుక్కల బెడద నుండి కాపాడండి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎం ఆర్ ఓ కార్యాలయం నందు శుక్రవారం ఏర్పాటుచేసిన ఎస్సీ మానిటరింగ్ కమిటీ సమావేశము ఎంపీడీవో లీలా మాధురి ఎం ఆర్ ఓ రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ పట్టణ లోని అనేక ప్రాంతాలలో పారిశుద్ధ్యం లోపం ఉందన్నారు అలాగే కుక్కల బెడద ఎక్కువగా ఉందని ఈ మధ్యనే చాలామంది వాటి బారినపడి ఆసుపత్రుల పాలయ్యారు అన్నారు అంబేద్కర్ భవనం ఎవరి ఆధీనంలో ఉంది పరిసరాల్లో ఉన్న రూములకు బాడుగ ఎవరు వసూలు చేస్తున్నారు ఆ అమౌంట్ దేనికి ఖర్చు పెడుతున్నారు ఆడిటింగ్ రిపోర్టులను గత మానిటరింగ్ కమిటీ సమావేశంలో అడిగామని ఈ సమావేశంలో కూడా దానికి సంబంధించి అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులు సరైన సమాధానం చెప్పడం లేదని ఎంఆర్ఓ రాము గత సమావేశంలో విచారణ జరిపి సంబంధించిన సమాచారం అందిస్తామన్నారు కానీ ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందివ్వలేదు అని అన్నారు పట్టణంలో పారిశుధ్యలోపం కుక్కల స్వయ విహారం చేసి అనేకమందిని కరుస్తున్నాయని విషయానికి కమిషనర్ మధుసూదన్ రెడ్డి సమాధానం ఇస్తూ వారం రోజుల్లోనే పట్టణం మొత్తం పారిశుద్ధ్య లోపం ఉన్న ప్రాంతాలలో పాగింగ్ చేపిస్తామని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కలను చంపరాదని వాటిని మదనపల్లి ఆసుపత్రికి తరలించి ఇంజక్షన్ వేయించి వదిలిపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పనింద్ర వి ఆర్ ఓ వేణుగోపాల్, మోనిటరింగ్ కమిటీ అధ్యక్షుడు రామయ్య ఎం ఆర్ పి ఎస్ నరసింహులు కంగా నెల్లూరు రమణ, పాముల హరి, వనమల దీన్ని ముని, గూడూరు పల్లి రాజా, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులపై అకారణంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలంటూ.. గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి సీఐ శ్రీనివాసంతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లోకనాథం మాట్లాడుతూ.. జర్నలిస్టుపై అకారణంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తరఫున భారీ ఎత్తున నిరసనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయప్రకాష్, జిల్లా ఈసీ మెంబర్ రమేష్, వెంకటేష్, జీడి నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల, ఉపాధ్యక్షులు ఎంజీఆర్, రఘునాథ రెడ్డి, కోశాధికారి నరేష్, సంయుక్త కార్యదర్శి రాజయ్య, విజయ్‌కుమార్, ఈసీ మెంబర్ రాజేంద్రన్, మహేంద్రన్, తేజ, సతీష్, సీనియర్ జర్నలిస్ట్ శివ చంద్రారెడ్డి, జయ చంద్ర నాయుడు, శేఖర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి నాయకుని కుటుంబంపై వైసీపి నాయకుల హత్యాయత్నం



పుంగనూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురంగ్రామంలో రామకృష్ణ హత్య మరువకముందే మరో టీడీపి నాయకుని కుటుంబంపై వైసీపీ నాయకులు హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకెలితే కొన్ని రోజులుముందు హత్యకుగురైన రామకృష్ణ వాళ్ల మరదలు భర్త అయినా అదే గ్రామానికి చెందిన టీడీపి నాయకుడు రామస్వామి కుమారుడు హరినాథ్(48) మధ్యాహ్నం హరినాథ్ కుమారుడు వెంకటేష్ కలిసి ద్విచక్ర వాహనంలో పొలం వద్దకు వెళ్తుండగా పెదిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడైన ఒంటిమిట్ట నారాయణస్వామి అనుచరులు వేణుగోపాల్ భరత్ సావిత్రమ్మ లక్ష్మీదేవి దారిలో కాపు కాసి కొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో హరినాథ్ తలపై భరత్ కత్తితో నరకడంతో స్పృహ కోల్పోయి అక్కడే పడిపోయాడు గమనించిన పొలంలో వారు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల్ని ఉన్నత విద్యకి దూరం చేస్తున్న కూటమి సర్కారు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా ఉన్నత విద్యార్థులు పై చదువులకి దూరమవుతున్నారని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మనం ప్రేమ్‌కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్యకి దూరం అవుతున్నారని మండిపడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## పిడుగు పడి టెంకాయ చెట్లు దగ్ధం



**పెనుమూరు మేజర్‌న్యూస్:** మండలంలో ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన చిన్నపాటి వర్షానికి పెనుమూరు మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన వాసు రైతు నివాస సమీపంలో ఉన్నటి కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు దగ్ధమైంది. అయితే ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణహాని జరగలేదు. అయితే ఆ సమయంలో పిడుగు పడడంతో పెద్ద శబ్దం రావడం గమనించిన స్థానికులు దగ్ధమవుతున్న కొబ్బరి చెట్టును తన సెల్ఫోన్లో వీడియోలో తీసుకున్నారు.

## ఆస్తి పన్నుపై 50శాతం వడ్డీ రాయితీ ఈ నెలాఖరు వరకు పొడిగింపు

- కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు ( ఏప్రిల్ 30వ తేదీ) వరకు పొడిగించిందని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి పన్ను బకాయిలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్ను బకాయిలను చెల్లించి వడ్డీలో 50శాతం రాయితీ పొందాలన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఈ నెలాఖరు లోగా ముందస్తుగా ఏకమొత్తంగా చెల్లించిన వారికి అసలులో 5శాతం రాయితీ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. సెలవు రోజుల్లోనూ నగరపాలక కార్యాలయంలోని పురసేవ కౌంటర్లు తెరిచి ఉంటాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## ఉచిత కంటి శిబిరంలో ఆపరేషన్‌కు 18 మంది ఎంపిక



**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్, పీ ఈ ఎస్ మెడికల్ కాలేజీ చే ఉచిత కంటి చికిత్స డయాబెటిక్ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు వంద మందికి పైగా ఇందులో పాల్గొన్నారు. 18 మంది ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్లు తెలిపారు.అదే విధంగా శనివారం వైద్య శిబిరానికి వచ్చిన వారికీ కుప్పం డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ కుటుంబ సభ్యులు భోజనాలును అందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, ప్రసాద్ , కృష్ణమూర్తి, లియో అమిగోస్ కుప్పం డిగ్రీ కాలేజ విద్యార్థులు పి ఈ ఎస్. వైద్య సిబంది పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు స్వామివారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసిడిఎస్ రాయల్ చెరువు సెక్టార్ సూపర్వైజర్ రేవతి అన్నారు రామచంద్రాపురం మండలంలోని ఐసిడిఎస్ కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అనుపల్లి పంచాయతీ గోకులాపురం అంగన్వాడి కేంద్రం నుంచి అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, బాలింతలు, గర్భిణీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన జన్మను ఇవ్వచ్చునన్నారు గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి, అంగన్వాడి టీచర్ ప్రమీల, విమల,తరుణీ,హరిత, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శాంతిపురం మండలంలో నిరుపేదల కుటుంబాలకు హాస్పిటల్ లో వైద్యం కోసం ఆర్థిక సహాయం రూ 7,55928 రూపాయలు నలుగురు మందికి అర్హులకు చెక్కులు పంపిణీ చేశారు మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు క్లస్టర్ ఇంచార్జులు విజయరామరెడ్డి, చంద్రశేఖర్, యూనిట్ ఇన్చార్జ్ ఆంజనేయరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్ ఎక్స్ ఎఎంసి వైస్ చైర్మన్ నాగరాజు, రమేష్ కొలమడుగు పంచాయతీ అధ్యక్షులు మురుగేష్ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మురుగేష్ నారాయణస్వామి రాజారెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ కెనమాకులపల్లి గ్రామంలో నెలకొని ఉండు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి12 తేదీ శనివారం అంకురార్పణం మొదలు నవమి 22వ తేదీ మంగళవారం పుష్ప యాగ ఉత్సవం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగునున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో మండలంలోని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు తెలిపారు.

# నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లపై చర్యలు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్ లకు ప్రత్యేక సూచనలు, సరైన రికార్డులు లేకుండా, నిబంధనలు పాటించని వారిపైన చట్టపరమైన చర్యలు విక్రమ్, ఇన్స్పెక్టర్, నగరి. చిత్తూరు జిల్లా యస్. పి మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పర్యవేక్షణ లో 12.04.2025 వ తేది నగరి పోలీస్ అర్బన్ స్టేషన్ నందు, నగరి టౌన్ నందు సత్రవాడ, ముడిపల్లి, నాగలాపురం, నాగరాజకుప్పం, మంగాడు రూట్లలో ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రోడ్ భద్రత, రికార్డులు కలిగి ఉండటం మరియు ఆటో నడపటం మొదలగు వాటిపైన క్రింద కనబరచిన ప్రత్యేక సూచనలు చేశారు. ఆటో నడిపే వ్యక్తి ఖచ్చితంగా యూనిఫామ్ ధరించి ఆటో నడపాలి. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఎఫ్‌సి, ఇతర డాక్యుమెంట్లు కలిగి వుండాలి. మద్యంతాగి గాని, సెల్ మాట్లాడుతూ గాని ఆటో నడపరాదు. అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడపరాదు. ఆటో నందు అధికంగా శబ్దం వచ్చే లౌడ్ స్పీకర్ పెట్టకూడదు. ఆటో నందు పరిధికి మించి జనాలను ఎక్కించుకొని వెళ్ళరాదు. ఆటోను ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేయడం చేయకూడదు. ఏకాంబరకుప్పం రైల్వే గేట్, సత్రవాడ వద్ద రోడ్ పైన వాహనాలు నిలుపరాదు. నిబంధనలు పాటించకపోతే మోటార్ వాహనాల చట్టం మేరకు చర్య తీసుకోబడును. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ ప్రమాదాల నివారణలో పోలీస్ వారికి సహకరించాలన్నారు.

## ఇంటర్ ఫలితాల్లోలో తిరుపతి ఎన్ఆర్ఐ విజయకేతనం






**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి ఎన్.ఆర్.ఐ. జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఈ విజయాలు సాధించడానికి కారకులైన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని,విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్.ఆర్.ఐ.విద్యాసంస్థల చైర్మన్ ఆలపాటి రవీంద్ర,సెక్రెటరీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్,డైరెక్టర్ కల్లూరి భాస్కరరావు అభినందనలు తెలియజేశారు.అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులు జూనియర్ ఎంపిసి కె.నందిని 465/470,కె.సోఫియా 464/470,కె.కీర్తన464/470,జె.లిఖిత 464/470,460 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 18 మంది.జూనియర్ బైపిసిలో ఏ అపర్ణ 435/440, ఎస్.అపర్ణ 431/440,ఎం.ప్రణీత 431/440,430 మార్కులకుపైగా ఆరుగురు విద్యార్థులు సాధించారని తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయకేతనం







**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శనివారం ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్థానిక ఎల్ఐసి రోడ్డులోని ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి, విజయకేతనం ఎగురవేశారని కళాశాల సంచాల కులు గిరిధర్ విశ్వనాథ్‌లు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ఫలితాల్లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంఇసి నందు వి.మురళీధరన్ 973 మార్కులు,బి.నిరంజన్ రెడ్డి 972,ఎం.బాలాజీ 972, బి.వాసు 971 మార్కులు, సీఈసీ విభాగంలో కే.సంజయ్ ఆచారి 949 మార్కులు, ఆర్.గణేష్ 948, పి.పూర్ణేష్ 942, ఎంపీసీ విభాగంలో కె.కిరణ్ కుమార్ 971,టి.శ్రీశాంత్ 968,డి పూర్ణేష్ 982, అదేవిధంగా మొ దటి సంవత్సరం ఎంఇసి నందు ఎం.పూజిత 489 మార్కులు,దేవేష్ రాయల్ 486, పి.కావ్య 485, సీఈసీ నందు పి.తస్లీమ్ 476, పి.తనుశ్రీ 475, సిహెచ్. సుదేవి 472,ఎంపీసీ నందు టీఎం మొహ మ్మద్ 448,ఎం పవన్ సాయి 424 మార్కులతో టాపర్లుగా నిలిచారని వారు తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభను చాటి ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను అలాగే ఇంతటి ఘన విజయానికి కారకులైన ఉపాధ్యాయులను వారు అభినందించారు.

## కెనుమాకులపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండలం కెనమాకులపల్లి గ్రామపంచాయతీ నందు ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు గత వారం రోజులుగా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం ముమ్మరంగా చేపడుతున్నట్లు సర్పంచ్ ఏవి జయరాం పంచాయతీ కార్యదర్శి అశ్వత్ నారాయణ తెలిపారు. పరిశుభ్రత గ్రామాలుగా మార్చడానికి ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజా ప్రతినిధులు నాయకులు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీధర్స్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సర ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. వీరిలో సి.ఉమామహేశ్వర్ ఎంపీసీ విభాగంలో 465 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు.అలాగే కె.నిత్యశ్రీ కళ్యాణి 464 మార్కులు,ఎ.లీనా శ్రీ 464,వి. శ్రీకర్ రెడ్డి 463,ఎ.యామిని 462, కె పనువ్య 462,పి.మానస 462, సి.షామిత రెడ్డి 460, సి.యశ్విత 460 మార్కులు సాధించారు. అదేవిధంగా 450 మార్కులకు పైబడి 37 మంది విద్యార్థులు సాధించారు. అలాగే జూనియర్ బైపిసి విభాగంలో సి.జ్యోత్స్న 433 మార్కులు, వి ఎస్. రక్షిత 426,ఎం.దివ్య 42, శ్రీ ధన్యత 419, వి.ప్రియదర్శిని 419 మార్కులతో పాటు,410 మార్కులకు పైబడి పదిమంది విద్యార్థులు సాధించారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ విభాగంలో బి.వన్షిక 987 మార్కులు, మహమ్మద్ ఇమ్రాన్ 987, పి. నిఖిలేశ్వర్ 985,ఆర్.యుక్త 984, మహమ్మద్ తాలిబ్ 980, డి.పోషిత 940 మార్కులతో పాటు 950 మార్కులు పైబడి 28 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. 98.31 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్మన్ మద్దినేని శ్రీధర్ అలాగే అధ్యాపకులు,విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు.ఉత్తమ ఫలితాలు సాధించడానికి తోడ్పడిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి.. ప్రణాళికలు ఆచరించండి

-రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి సూచన




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ భవిష్యత్తుకు ప్రణాళికలు ఆచరించాలని బైరాగి పట్టెడ లోని రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్స్ (రిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఆ కళాశాల నందు ఎంబీఏ,ఎంసీఏ ఎంఎస్సి కంప్యూటర్స్ విద్యార్థులకు మ్యాజిక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న కమ్యూనికేషన్,ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై శిక్షణ తరగతులు శనివారం ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచీకరణకు వస్తున్న సాంకేతిక మార్పులకు అవసరమైన నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే సెల్ ఫోన్ లను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తన చేతుల మీదుగా సర్టిఫికెట్లను, బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో "మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్"కు చెందిన గురు సాయి,వెంకట ప్రసాద్,సుబ్రహ్మణ్యం, కళాశాల నిర్వాహకులు వై.కొండారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వై. ఆనంద రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ వై.విజయ్ రెడ్డి, ఎంబీఏ హెచ్ఓడి డాక్టర్ పి.నిరంజన్ రెడ్డి,ఎంసీఏ హెచ్ఓడి మధుర,పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు




(మొదటిపేజీ తరువాయి)

అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఒకే వేదికపై సమస్త మూలవరులను దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించారు. అదేవిధంగా ప్రతినెలా పౌర్ణమినాడు తిరుమలలో నిర్వహించే గరుడుసేవను వార్షిక వసంతోత్సవాల కారణంగా టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ మాఫీయా

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ బియ్యం తరలించేస్తున్నారు. మాఫియాగా ఏర్పడి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి లారీల నుంచి నెల్లూరుకు ఎగుమతి చేసే అక్కడ రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి దుకాణాలకు సరఫరా చేస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి ఈ దందా సాగిస్తున్నారు. నాయుడుపేటలో కొంత మంది, సూళ్లూరుపేటలో కొంతమంది, దొరవారిసత్రంలో కొంత మంది, తడలో కొంతమంది, ఓజిలి మండలంలో కొంతమంది ఒక్క మాఫియాగా ఏర్పడి యథేచ్ఛగా రేషన్ బియ్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. వీరు రాత్రి వేళల్లో బియ్యాన్ని లారీల్లో వాహనాల్లో సరిహద్దు దాటిస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ, అధికారులు పట్టించుకున్న దాఖలాల లేవు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రేషన్ బియ్యం మాఫియాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**భాగాలుగా పంచుకొని...** మండలాలను భాగాలుగా పంచుకున్న రేషన్ మాఫియా, దళారులతో రేషన్ బియ్యాన్ని భారీగా సేకరిస్తుంది. డీలర్లకు ముందే అడ్వాన్స్‌లు ఇచ్చేసి, ప్రతి నెల బియ్యం సేకరిస్తూ, అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పేదలకు ప్రభుత్వం రూపాయికే బియ్యం అందిస్తుండగా, కార్డుదారుల నుంచి డీలర్ కేజీ రూ.8 కోనుగోలు చేసి దళారులకు రూ.15 అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిని దళారులు రేషన్ మాఫియాకు రూ.35లు అమ్ముతున్నట్లు సమాచారం. ఆ తరువాత నేరుగా రైస్ మిల్లులకు తరలించి రీసైక్లింగ్ చేస్తున్నారు. అనంతరం లారీల ద్వారా భారీగా తరలించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది.




**చర్యలు తీసుకోవాలి...** అధికార యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్ల, స్మగ్లర్ల ఇష్టారాజ్యం నడుస్తోంది. ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైస్ మిల్లులపై దాడులు నిర్వహించి,అక్రమంగా రేషన్ బియ్యాన్ని రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మేధావులు కోరుకుంటున్నారు.

# వెంకయ్య నాయుడుకి బీజేపీ నేతలు ఘన స్వాగతం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతిలోశనివారం జరుగనున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నందుకు హైదరాబాదు నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు పలువురు బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బొల్లకాయల విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు వెంకయ్య నాయుడుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు.



# శ్రీవారి దర్శనానికి డిస్పోజబుల్ పాదరక్షలతో మహా ద్వారం వరకు వచ్చిన భక్తులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనంకి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి డిస్పోజబుల్ పాదరక్షలు ధరించిన భక్తులు. మూడు ప్రాంతాల్లో తనిఖీ చేసిన గుర్తించని టీటీడీ విజిలెన్స్ సిబ్బంది. దారుణంగా విఫలమైన భద్రతా అధికారులు. తిరుమలలో వరుస అపచారాలు జరుగుతున్న టీటీడీ నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు.



# భువనేశ్వరి ట్రేడ్‌ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పట్టణంలో భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆరణీ శ్రీనివాసులు శనివారం రాత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మును పెన్నడూ లేని విధంగా 300 అడుగుల పేర్ గేటుతో పాటు దేశ విదేశాల నుంచి తెప్పించిన మనస్సులతో ఉత్సాహపరిచే విధంగా జలకన్యుడు, జలకన్యల విన్యాసాలు అందర్నీ అలరించనున్నాయి. అదేవిధంగా అండర్ వాటర్ టన్నల్‌లో వివిధ రకాల అందమైన అరుదైన చేపలతో మన





సుల్ని మంత్రముగ్ధులను చేసే ఫిష్ అక్వేరియం క్యాబ్ డ్రైవింగ్, పిల్లలకు పెద్దలకు సాయం సంధ్య వేళలో చక్కటి ఆటవిడుపు, యువతకు విజ్ఞానం, వినోధం, విహారం, కోసం అతి పెద్ద జాయింట్ వీల్ కప్ అండ్ సాసర్ బ్రేక్ డాన్స్ మినీ ట్రైన్ కొలంబస్ సెలంబో, హెలికాప్టర్ మేరీ గ్రౌండ్ వంటి 30 పైగా అబ్బురపరిచే ఎంమూజ్మెంట్‌రైడ్స్‌తో పాటు 100కు పైగా స్టాల్స్‌లో ఎంటర్టైన్మెంట్ ఐటమ్స్ యువతకు ఎంతగానో ఆకట్టుకునే జైపూర్ బ్యాంగిల్స్, హైదరాబాద్ డ్రెస్సెస్ ఇమిటేషన్ జ్యువెలర్స్ కలకత్త టాయిస్ సింగపూర్ హ్యాండ్ క్రాఫ్ట్, తిరుపూర్ కాటన్ డ్రెస్సెస్ బాంబే ఫ్యాషన్స్ మొదలగు ఎన్నో రకాల షాపింగ్ స్టాల్స్, నోరూరించే పలురకాల ఫుడ్ ఐటమ్స్ సిమ్లా మిర్చి బేబీ చార్ట్ పాప్కార్న్ క్యాండీ స్వీట్‌కార్న్ మరెన్నో తినుబండారాలు, కూల్‌డ్రింక్స్ ఐస్ క్రీమ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో ఉన్నాయని ఈ వేసవి కాలంలో పిల్లలు మొదలు పెద్దల వరకు అందరూ వారి యొక్క వినోదాల్ని ఈ ఎగ్జిబిషన్ ద్వారా పంచుకోవాలన్నారు. ఎగ్జిబిషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్‌సి ముని కిష్టయ్య, జనసేన తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, అఖిలభారత యాదవ సంఘం అన్నా రామచంద్రయ్య, కార్పొరేటర్ అన్న అనిత, జనసేన పార్టీ నాయకురాలు సుభాషిని, వూకా విజయ్ కుమార్, రమణ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఏపీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఏర్పాటు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సహాయ వంట మనిషి వల్లూరు రాజా వైదీశ్వరన్ ని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అర్చక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా శ్రీకాళహస్తి దేవాలయం ఉద్యోగి దర్భా లావణ్యని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య మహిళ విభాగం ఉపాధ్యక్షురాలుగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.





## వక్ఫ్ బిల్లుపై మిత్రపక్షాల అబద్ధాలను బయట పెట్టాలి

**– బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మా ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ద్వారా వక్ఫ్ భూముల మెరుగైన నిర్వహణ పారదర్శకత సరైన వినియోగాన్ని నిర్ధారిస్తుంది అన్నారు ఈ చట్టం పేద ముస్లింలకు ప్రత్యేక అధికారాలు కల్పించడంలో అలాగే వారి విద్య ఆరోగ్య సౌకర్యాలను రాజకీయాలతో వక్ఫ్ బిల్లు విషయంలో ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నది అన్నారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఏప్రిల్ 20 నుండి మే 5 వరకు దేశవ్యాప్తంగా వక్ఫ్ సంస్కరణ ప్రజా అవగాహన ప్రచారం నిర్వహించనున్నదని దీని ద్వారా మా కార్యకర్తలు కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు అబద్ధాలను బయటపెట్టి ఈ చట్టం యొక్క ప్రయోజనాల గురించి మా ముస్లిం సోదరులు సోదరీమణులకు అవగాహన కల్పిస్తామన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థులచే అత్యున్నత ఫలితాలు సాధిస్తున్న ఏకైక సంస్థ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ ఫలితాలను ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ ఏ. దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అని అలాగే విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## కుప్పం ఐ.ఆర్.ఎమ్ విద్యార్థుల విజయకేతనం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని ఐఆర్ఎమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అత్యుత్తమ రాష్ట్రస్థాయి ర్యాంకు లను సాధించినట్లు కళాశాల చైర్మన్ బి.ఎం ధయానిధి పేర్కొ న్నారు. ఐ.ఆర్.ఎమ్ కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి అత్యున్నత మార్కులతో అగ్రగామిగ నిలచిన ఏకైక విద్యాసంస్థ మన ఐ ఆర్ ఎం జూనియర్ కళాశాల అన్నారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో నియోజకవర్గంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ నందు ఎస్. శ్రేయ 985/1000, వి. మౌనిక 955/1000, ఆర్. మోహిత 950/1000, బైపీసీ గ్రూప్ నందు ఎస్. మేఘన 930/1000, బి. కోమల 911/1000, ఏ సహన 909/1000, సీఈసీ గ్రూపు నందు ఎల్.నందిని 925/1000, బి.రాగిణి 918/1000, ఎం.గుణ వర్షిని 912/1000, ఎంఈసి గ్రూపు నందు ఎం.ధనుష్ కుమార్ 897/1000 మార్కులతో విజయకేతనం ఎగరవేశారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో ఎంపీసీ నందు జి.సుప్రియ 460/470, ఏ. సాయి చరణ్ 447/470, వి. యశ్వంత్ కుమార్ 406/470, బైపీసీ గ్రూపు నందు ఎం.ఉమేసభ 394/440, పి. యశస్విని 386/440, ఎం.హరిప్రియ 351/440, ఎంఈసి నందు జి. విద్యాధరిని 452/500, వి. విద్య రెడ్డి 427/500, సిఇసి గ్రూపు నందు వి. పూర్ణిమ 460/500, పి.పల్లవి 450/500, ఆర్.నందిని 443/500 మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయాన్ని పొందిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ బి ఎం ధయానిధి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి , అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గుణశేఖర్ నాయుడు జయంతి



**పలమనేరు, మేజర్ న్యూస్:** బలిజ అభ్యుదయ సేవ సంఘం (బాస్ )వ్యవస్థపాక అధ్యక్షులు, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ స్వర్గీయ జిల్లేడు గుణశేఖర్ నాయుడు 71 వ జయం తిని అయన కుటుంబసభ్యులు జిల్లేడు అరుణ్ కుమార్ ఆయన సతీమణి భార్గవి, పిల్లలు సాహిత్య రాయ్, కేతన్ రాయుడు స్థానిక శ్రీకృష్ణదేవ రాయల విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.మొదట అయన విగ్రహానికి పూలహారం సమర్పించి అనంతరం పేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు శ్రీధర్, అమ్ములు, కోటి, నరేష్, దైవప్రసాద్,జగ్గా శంకరప్ప, జగదీష్, చైతు, సుదర్శన్, శ్యామ్, వెంకటేశ్వర్లు, శబరి, మంజు, సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో ఉన్న టీటీడీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- టీటీడీ చైర్మన్, ఈఓ క్షమాపణలు చెప్పాలి**

**- తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్**



తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: తిరుమలలో టీటీడీ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది నిద్రవస్థలో ఉన్నారని అందుకే కొందరు భక్తులు పాదరక్షలతో శ్రీవారి మహా ద్వారం వరకు రాగలిగారని తక్షణం ఇందుకు కారణమైన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. శనివారం ముగ్గురు భక్తులు పాదరక్షలతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి ఆలయ మహాద్వారం వరకు మూడు సెక్యూరిటీ పాయింట్లు దాటుకుని పాదరక్షలతో వస్తున్నా గుర్తించకపోవడం దారుణ వైఫల్యం అని మండిపడ్డారు. ఖద్దరు చొక్కాలతో కాస్త క్లాస్‌గా కనిపిస్తే వారి వైపు కన్నెత్తి కూడా సిబ్బంది చూడటం లేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. పాదరక్షలతో వచ్చిన భక్తులకు వారుచేసిన తప్పు తెలిసేలా తిరిగి వెనక్కి పంపించకుండా వారి పాదరక్షలు ఆలయ మహాద్వారం ముందు పెట్టించి వారిని ఆలయంలోకి పంపించి మరో తప్పు చేశారన్నారు. తప్పు చేసిన భక్తులు దర్శనం చేసుకుని వెలుపలికి వచ్చేంతవరకు వారి పాదరక్షలు ఆలయం మహాద్వారం వద్ద ఉంచి సిబ్బంది మరో తప్పు చేశారన్నారు. ఇప్పటికే విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం, నిద్రా వస్థ కారణంగా ఆలయ పవిత్రతకు భంగం కలుగుతోందని భక్తులు ఆవేదన చెందుతున్నారని ఆయన విమర్శించారు. తప్పులు మీద తప్పులు జరుగుతున్నా వీటిని చూసి చూడనట్లుగా వదిలివేయడం టీటీడీ అధికారులకు కూడా పరిపాటిగా మారుతోందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాదరక్షలతో వచ్చిన భక్తులకు జరిమానాలు విధించాలని, వీరిని గుర్తించని సెక్యూరిటీ సిబ్బందిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణం వారిని అక్కడ నుంచి మరోచోటికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ టీటీడీ ఈవో, చైర్మన్ శ్రీవారి భక్తులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాస్ వృద్ధాశ్రమంలో కార్వేటినగరం మేజర్ పంచాయతీ సుద్దగుంట గ్రామానికి చెందిన డాక్టర్ ఉసురు పాటి వెంకటేశ్వర్లు ఐఏఎస్ రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ త్రిపుర వారి తల్లిదం డ్రులు జ్ఞాపకార్థం కోసం కీర్తిశేషులు ఉసురుపాటి వెంకటస్వామి నాగమ్మ వారి 32 వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారికి కావలసిన వస్తువులను ఉపాధ్యాయులు కిరణ్ అందజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో 'కుప్పం జూనియర్ కళాశాల' విద్యార్థుల ప్రభంజనం




**కుప్పం, మేజర్‌న్యూస్:** శుక్రవారం విడులైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 'కుప్పం జూనియర్ కళాశాల' విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులను సాధించినట్లు బీసీఎన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు బీ.సీ నాగరాజు తెలిపారు. బీసీఎన్ విద్యాసంస్థల్లో భాగమైన కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి అత్యున్నత మార్కులతో అగ్రగామిగా నిలిచిన ఏకైక విద్యా సంస్థ కుప్పం జూనియర్ కళాశాల అన్నారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో నియోజకవర్గంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు ఎస్.గగన 1000 మార్కులకు గాను 985 మార్కులు, బైపీసీ నందు ఎం.దీపక్ 982/1000 మార్కులు , సి ఈ సి గ్రూపు నందు ఏ.ఫిజా 947/1000 మార్కులు, ఎం ఇ సి గ్రూప్ నందు హెచ్. అనుతంద్రాల్ 911/1000 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు నందు పి.రాశి , బి.పి నిత్యానందిని -462/470 మార్కులు, బైపిసి గ్రూప్ నందు ఎస్. చిత్ర - 432/440 మార్కులు, ఎంఈసి నందు టి.పి నయనా శ్రీ 488/500 మార్కులు, సిఇసి నందు వి. గీతాంజలి - 476/500 మార్కులతో విజయకేతనం ఎగిరవేశారని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను వారి తల్లి,తండ్రులను అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్పర్సన్ శ్రీమతి శాంతా నాగరాజు అభినందించారు.

## వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళరెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం రామాపురం కు చెందిన ఓబుళరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినాయకత్వం నియామక ఉత్తర్వులను జారీ చేసింది. ఎస్వీ యూనివర్సిటీలో పీజీ, పీహెచ్.డీ పూర్తి చేసిన ఓబుళరెడ్డి, సుదీర్ఘకాలం విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతు న్నారు. గతంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడిన తర్వాత, వైయస్సార్ విద్యార్థి సంఘంలో ఓబుళ రెడ్డి చురుకుగా వ్యవహరించారు. సమైక్యాంధ్ర ఉద్యమం ప్రత్యేక హోదాపై ఉద్యమం వంటి పలు ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఓబుళ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు, విద్యార్థులకు, యువతకు, మహిళలకు,ఎన్నో సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ సీఎం గా గెలిపించేందుకు విద్యార్థులు, యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి తోడ్పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సమన్వయకర్త, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో వికాస్ విద్యార్థుల విజయ కేతనం

**కుప్పం, మేజర్ న్యూస్ :** 2024-2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో కుప్పంలోని వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని కళాశాల చైర్మన్ డా: ఎమ్. మంజునాథ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రారంభించినప్పటి నుండి రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న వికాస్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం ఫలితాల్లో సైతం అత్యుతమ ఫలితాలను సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో కుప్పం నియోజకవర్గంలో ప్రథమ స్థానాన్ని ఎమ్. అర్షియా 983/1000, కె. సుమిత్ర 971/1000మార్కులు సాధించారు.అదేవిదంగా ఎంపీసీలో కె. బి. మేఘనప్రియ 981/1000, ఎమ్. చిత్ర 961/1000, ఎమ్. ఎన్. హర్షిత 931/1000, సీఈసీ విభాగంలో సి. నాగవేణి 934/1000, ఆర్. అరుణ్ 914/1000 జూనియర్ బైపీసీ విభాగంలో కుప్పం నియోజకవర్గంలో ప్రథమ స్థానాన్ని వి. నదియా 420/440 మార్కులు సాధించారు. సిఇసి విభాగంలో జె. ఎమ్. జ్యోతిక 468/500, ఎంపీసీ లో ఎస్. గాయత్రి 435/470, ముకుంద 431/470, బి. శిరీష 429/470, ఆర్. పూజిత 418/470, కె. వేణుగోపాల్ 414/470 మార్కులు సాధించారు. వెనకబడిన విద్యార్థులను సైతం ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడానికి అనునిత్యం కృషిచేస్తున్న అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ వై. రాజశేఖర్ అభినందించారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన పాపానాయుడుపేట ఇంటర్ విద్యార్థులు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ , ఆర్ఐఓ జీ.వి. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కే.గౌతమి 969/1000, కళాశాల ప్రథమ స్థానంలోనూ, ఆర్. పావని 965/1000 కళాశాల ద్వితీయ స్థానంలోనూ, ఏ. మానస 963/1000 కళాశాల తృతీయ స్థానంలోనూ నిలిచారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో వి.కుమారి 420/470 ప్రథమ స్థానంలోనూ, ఎన్ జగదీష్ 418/470 ద్వితీయ స్థానంలోనూ, ఏ సుస్మిత 413/440 తృతీయ స్థానంలోనూ నిలిచి మంచి ఫలితాలు సాధించారన్నారు. 93% ద్వితీయ సంవత్సరం, 51 శాతం ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణులయ్యారన్నారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ , అధ్యాపకులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ వివేకానంద విద్యార్థుల విజయ కేతనం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటర్ ఇడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాలలో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవ త్సరం ఫలితాలలో అన్ని విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించి చిత్తూరు టౌన్ టాపర్ గా విజయకేతనం ఎగురవేశారని కళాశాల కరె స్పాండెంట్ మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడులు తెలి పారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో సాయి లహరి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, బైష్ణవ్ 466, భిన సాయి శ్రీ 465, బిందు సాయి 465, మౌనిక 465, లోక ప్రియా 465, బాలాజీ 465, నేతాజీ 464, భీష్యంత్ 464, చరణ్ రెడ్డి 464, మేఘన 463, జగదీష్ 463, జస్వంత్ 463, హిమాని 462, ఢిల్లీ బాబు రెడ్డి 462, వీణ 461, అభినవ్ రాజ్ 461, రోహాన్ 461, హారిక 460, శిరీష రెడ్డి 460, బోనిక్ సాయి రెడ్డి 460, గాయత్రి 460, తిరుమలేష్ 459, జనని 459, లోహిత్ 458, రక్షని 458, మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో గౌతమి 431, జాస్మిన్ 417, షరోన్ 416, శైలజ 413, సీఈసీ విభాగంలో చందు 465, ఢిల్లీ రాణి 465, రైహాన 443 మార్కులు సాధించగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 400 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 172 మంది ఉన్నారని, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి నందు కావ్య 990, భావన 987, చక్రదీప్ రెడ్డి 986, దిశ హారిణి 985, హిమీష్ వర్ 984, లక్ష్మయ 984, బాలు 984, మోహిత్ 983, రాకేష్ 981, రిష్మిత 981, ఉదయశ్రీ 980, నికిత 980, మార్కులు సాధించగా, బైపీసీ నందు గాయత్రి 980, నిర్మల్ కుమార్ 973, శైలు 967, సాయి కిషోర్ 952, రూఫిన 967 మార్కులు సాధించగా సీఈసీ విభాగం నందు జాహ్నవి 960, బోమిత 943, యమునా 942 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరంలో 73 మంది విద్యార్థులు 900 కన్న ఎక్కువ మార్కులు సాధించారని ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిరంతర కృషి చేసిన అధ్యాపకులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల యాజ మాన్యం మహేంద్రకుమార్, భాస్కర్ నాయుడు ప్రిన్సిపాల్ రవీంద్రరారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా పూసల రవి

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ బీసీ సంఘాల సంఘం ఉపాధ్యక్షులు పల మనేరుకు చెందిన పూసల రవిని నియ మించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. శనివారం హైదరాబాద్ బీసీ భవన్ నందు రవికి నియామకపు పత్రాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జి షణ్ముగం సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా పూసల రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా నియమించిన కృష్ణయ్య కు అలాగే దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం శ్రమిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్యకు తోడుగా ఉండి జాతీయస్థాయిలో బీసీ సంక్షేమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్రాల వారీగా బీసీల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం శంముగం ఆధ్వర్యంలో తిరుమల వెంకటేశ్వర స్వామికి ప్రసాదాలను శేష వస్త్రాలను కృష్ణయ్యకు అందించారు.



## కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి




**నగరి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అధికారానికి వచ్చి 11 సంవత్సరాల్లో డీజిల్ పెట్రోల్ ధరలను అనేకసార్లు పెంచడం జరిగింది పేదలు ఉపయోగించుకున్న గ్యాస్ సిలిండర్ పైన 50 రూపాయలు పెంచడం దాన్ని నిరసిస్తూ పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరుతూ నగరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం స్టాచ్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ బిజెపి అధికారం రాకముందు 60,రూపాయలలో ఉన్నటువంటి పెట్రోల్ డీజిల్ ధరలు బిజెపి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత ఈరోజు 110 రూపాయలు కు పెరగడం జరిగింది. అదేవిధంగా గ్యాస్ ధర పెంచి పేదలకు అందని పరిస్థితుల్లో ధరలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన ప్రతిసారి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు తగ్గించాలని బాధ్యత ఉన్నప్పటికీ పెంచడంలో ఉన్నటువంటి శ్రద్ధ తగ్గించడంలో మాత్రం శ్రద్ధ లేదు. దీనిని సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ సామాన్య ప్రజానీకంపై భారాలను మోపుదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత సిలిండర్లు ఇస్తామని ప్రకటిస్తూనే సిలిండర్ల ధరలు పెంచడానికి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి మాట్లాడుతూ పెంచిన ధరలు పూర్తిగా వినియోగదారులకు నష్టం జరగదని పూర్తిగా ఏజెన్సీలకే వర్తిస్తాయి అని చెప్పడాన్ని చూస్తే దేశ ప్రజలను మోసం చేయడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తామని చెప్పుతూనే కేంద్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం సిలిండర్ ధరలను పెంచడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. పక్క రాష్ట్రాల్లో తమిళనాడు కర్ణాటకలో డీజిల్ పెట్రోల్ ధరలు మన రాష్ట్రం కంటే ?10 తక్కువ మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల్లో ఉన్న డిజల్ పెట్రోల్ ధరలు తక్కువ ఉందని మేము అధికారానికి వస్తే మన రాష్ట్రంలో కూడా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ,కానీ అధికారానికి వచ్చిన కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం. ఈరోజు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యవసరదారుల పెరిగి పేద మధ్య తరగతి ప్రజలు తమ కుటుంబాల పోషించడంలో ఇబ్బందులు పడుతున్నారు ఈరోజు దేశంలో ఆటో టాక్స్ డ్రైవర్లు పెరుగుతున్నధరలతో ఇబ్బంది పడుతూ కుటుంబ పోషణ భారంగా మారుతున్నది. ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించి పెట్రోల్ డీజిల్ ను జిఎస్టి పరిధిలోకి తేవాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శి వేలన్, పార్టీ నాయకులు భాషా విజయకుమార్ ఏఐటియుసి నాయకులు శేఖర్ ఏసు లాజరు గోవింద రెడ్డి , మనీ జార్జ్ అయులు, రాజా హరి రఫీ రాజేష్ చంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో గంజి ప్రసాదం వినియోగం, చలివేంద్ర ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసిన మేల్మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆలయంలో వేసవికారణంగా భక్తులకు బాటసారులకు ప్రతినిత్యం ఉదయం ఎనిమిది గం" 30 నిమిషాల నుండి 10 గం" 30 నిమిషాల వరకు విరామం లేకుండా గంజి అంబలి ప్రసాదం వినియోగం చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు మొదట ఉదయం ఏడు గంటల నుండి ఎనిమిది గంటల 30 నిమిషాల వరకు అమ్మవారికి పుష్పార్చన కుంకు అర్చన 1008 పుష్పాలతో విశేషా



పూజలు జరిగాయి అదే సమయంలో చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ ప్రతి ఉదయం రోజుకు 250 మందికి పైగా వినియోగం చేయబడుతుందని ముఖ్యంగా తిరుమలకు వెళ్లే పాదచారులకు స్థానిక చేతి పని చేయు కార్మికులకు ప్రతిరోజు అంబలి, గంజి, మజ్జిగ, పంపిణీ చేయబడుతున్నదని స్థానిక భక్తుల పూర్తి సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు, భక్తుల వారి వారికి కోరికలు తీరిన విధంగా అంబలి ప్రసాదం, గంజి ప్రసాదం, మజ్జిగ. కావలసిన వస్తువులు సమకూర్చిన వారి వారి కుటుంబ సభ్యుల పేరు పై అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు వినియోగం చేయగలమనీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు నగరి మున్సిపాలిటీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర , మహమ్మద్ జనత్ ఆర్ ఎం పి, అంబ్రోస్ విల్సన్. ఆర్ ఎం పిపాల్గొన్నారు ఒకే కులం ఒకే మతం అన్న రీతిలో ముగ్గురు పాల్గొనడం విశేషం మరియు స్థానికులు ఆలయ ఉభయ దారులు సేవకులు, ప్రభాకర్, కైలాసం, కరణం రమేష్. ఎంకేసి మోహన్, మహిళా భక్తులు, ఆలయ సేవకులు ,భక్తులు, పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్పీడబ్ల్యూజేసీ విద్యార్థినుల విజయ దుందుభి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల(ఎస్పీడబ్ల్యూజేసీ) విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి 93 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి తెలిపారు.టీటీడీ యాజమాన్యం రూపొందించిన నిర్దిష్ట ప్రణాళికలను అనుసరించి ప్రిన్సిపాల్ నిశిత పర్యవేక్షణలో అధ్యాపకుల సమిష్టి కృషితో



ఈ ఫలితాలని సాధించగలిగారని టిటిడి డీఈఓ విజయలక్ష్మి అభినందించి,కళాశాల టాపర్ పి వంశిక ను(బాలమందిరం) ఎమ్ పి సి 982/1000 ప్రత్యేకంగా అభినందించారు ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు 1340 మంది పరీక్ష రాస్తే అందులో 708 మంది జిల్లాస్థాయిలో,290 మంది ప్రథమ శ్రేణి,108 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం టా పర్స్ విద్యార్థినిలు ఎన్.దివ్య 432/440 బైపిసి (టి.ఎమ్).ఎంపిసి మృదుల ఎమ్ పి సి 461/470,ఎన్.లావణ్య ఎమ్ పి సి 461/470, జి. స్రవంతి ఎమ్ఈసి 485/500, బి.అనిత బైపీసీ (ఇ.ఎమ్) 431/440, సి.అరుణ బైపీసీ (ఇ.ఎమ్) 431/440, ఎ చాందిని బైపిసి (ఇఎమ్) 427/440, వై లావణ్య బైపీసీ (ఇఎమ్) 427/440 యు నవ్య బైపిసి (ఇఎమ్) 425/440,వి.ప్రణీత హెచ్ ఈ సి (ఇ .ఎమ్) 483/500, ఆర్ చందన హెచ్ ఈ సి (ఇఎమ్) 486/500, కె ఆర్.పూజ హెచ్‌ఈసి (ఇ.ఎమ్) 482/500 ద్వితీయ సంవత్సరం టాపర్స్ విద్యార్థినిలు పి.వంశిక ఎంపీసీ (ఇ.ఎమ్) 982/1000, సి.లక్ష్మీ ప్రసన్న ఎమ్ పి సి (ఇ.ఎమ్) 980/1000, ఎమ్ గీతాంజలి ఎమ్ పి సి (ఇ. ఎమ్) 977/1000, ఎన్. శిరీష బై పిసి (ఇ.ఎమ్) 976/1000,సి.స్పందన ఎమ్.పిసి (ఇ.ఎమ్) 975/1000,కె.ఆర్ నందిని ఎంపీ సి 974/100,వి.పావని ఎమ్ పి సి 974/100,కె. కావ్య ఎంపిసి (ఇ.ఎమ్) 969/1000,ఎన్.శ్రీలక్ష్మి బైపిసి (ఇ.ఎమ్) 969/100,ఎమ్. గాయత్రి ఎంపిసి 966/100, ఎమ్.గంగోత్రి ఎమ్పిసి 966/100,పి. శిరీష బైపీసి 980/1000,ఎ.నవ్య బైపిసి 975/1000,జి.మానస సిఈసి 977/1000 వీరందరిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించి రాయబోయే ప్రవేశ (ఎంట్రన్స్)పరీక్షలు నీట్, జేఈఈ, లా సెట్,తదితర వాటిల్లో కూడా రాణించాలని ప్రోత్సహించారు.

## రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 శాతం ఉత్తీర్ణత

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగ రంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం 46%, ద్వితీయ సంవత్సరంలో 57% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ కళాశాలలో తృతీయ సంవత్సరం ఎంపీసీలో నరసింహ రాజు 1000 మార్కులు గాను 906 మార్కు సాధం చారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో భువ నేశ్వరి 892 మార్కులు, ప్రథమ సంవత్స రంలో వాసవి 421, రేఖ 404, అలాగే ఒకేషనల్ కోర్సుల్లో మౌనిక 466, లలిత 441, వైష్ణవి 874, మార్కులు సాధం చారు. ర్యాంకులు సాధించిన వారం దరినీ ప్రిన్సిపాల్ అభినందించారు.







## సాయి విద్యానికేతన్ ప్రభంజనం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలలో చిల్లకూరులో ఏర్పాటై ఉన్న సాయి విద్యానికేతన్ జూనియర్ కాలేజీలో విద్యార్థిని గాయత్రి 465/470 మార్కులు సాధించి గూడూరు డివిజన్‌లో ప్రథమ స్థానాన్ని సాధించింది. కళాశాలలో మరికొందరు మౌనిష 464/470 ద్వితీయ స్థానాన్ని




కైవసం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా 12 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను, అధ్యాప కులను సాయి విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ బి.వెంకటేశ్వర్లు మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్రరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ బాబు రెడ్డి, ప్రిన్సిపల్ మునిశేఖర్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వైకాపా రాష్ట్ర విద్యార్థి ఉభాగ సంయుక్త కార్యదర్శిగా కళ్యాణ్ భరత్

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శిగా చౌడేపల్లికి చెందిన కళ్యాణ్ భరత్‌ను నియమించారు. ఆయనకు



ఉత్తర్వులు జారీ అయ్యాయి తొలి నుంచి రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డిల పిలుపుమేరకు అనేక కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. కళ్యాణ్ భరత్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్ఠానం వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శిగా నియమించింది. తనపై నమ్మకముతో ఇంతటి బాధ్యతను అప్పగించిన పెద్దిరెడ్డి కుటుంబానికి రాష్ట్ర పార్టీకి కళ్యాణ్ భరత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాయలసీమ కాలేజ్ విజయ ఢంకా

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం 2024-25 సంవత్సరం మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఫలితాల్లో రాయలసీమ కాలేజ్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. శనివారం వదిలిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు 470 మార్కులు గాను జివిఎం వంశీక 464, కే విష్ణు ప్రియ 460, బైపీసీ గ్రూప్‌లో 440 మార్కులకు గాను బి షారోన్ ప్రియ 428, ఎస్.కె భూస్యాసిన్ 415, సీఈసీ గ్రూప్ నందు 500 మార్కులకు గాను డి గణేష్ 477, పి నిషిత ఆమన్ 476, అలాగే రెండవ సంవత్సరం లో ఫలితాల్లో1000 మార్కులకు గాను ఎంపీ సి గ్రూప్ ఎస్.కె అమరన్ 979, బి శ్రీను 978, పి గగన 977,పి జాహ్నవి974, ఎం సాహిత్ 971, బై. బీ.సీ గ్రూప్ నందు 1000మార్కులకు గాని 969,951,949, సి ఈ సి గ్రూపు నందు 1000 మార్కులకు గాను జి నాగేశ్వరి 964, రేవతి 955, మార్కులతో విజయ ఢంక మోగించారు. అన్ని గ్రూపులలో జూనియర్ ఇంటర్ 400 మార్కులు పైగా సాధించినమా విద్యార్థులు 40మంది, సెకండ్ ఇయర్ లో 900 మార్కులు పైగా సాధించిన మా విద్యార్థులు 60 మంది, రాయలసీమ కాలేజీలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ ఎస్. సుబ్బరామిరెడ్డి, వారి సిబ్బంది కలిసి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యానికేతన్ ఆల్‌టైమ్ రికార్డు

**వి.కోట మేజర్ న్యూస్:** ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో వి.కోట మండలంలో ప్రముఖ విద్యాసంస్థ విద్యానికేతన్ విద్యా సంస్థ విద్యార్థులు ఆల్‌టైమ్ రికార్డును సృష్టించారు.ఈ మేరకు విద్యానికేతన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన



విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో470/ 463 నేహ, జూనియర్ బైపీసీ ఆయిషా 440/434, జూనియర్ సీఈసీ 500/477 పూజియా, జూనియర్ సీఈసీ 500/476 స్టేట్ మార్కులు సాధించామని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 986 మార్కులను సానియా స్టేట్ 6 ర్యాంకు సాధించింది. విద్యానికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలలో ఇంతటి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లితండ్రులకు మా యొక్క శుభాకాంక్షలు ఇటువంటి ఫలితాలు ప్రతి ఏటా సాధించుచూ కళాశాల అభివృద్ధికి పాటుపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

## ఇంటర్‌లో కన్నెమడుగు వేదశ్రీ ప్రతిభ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంజీఎం



కళాశాలలో చదివిన కన్నెమడుగు వేదశ్రీ విశేష ప్రతిభ కనబరిచింది. ఈ విద్యార్థిని ఎంపీసీ విభాగంలో 965 మార్కులు సాధించింది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె కు చెందిన కన్నెమడుగు దేవేంద్ర, పద్మావతి దంపతుల కుమార్తె ఈ బాలిక. వేదశ్రీ ప్రాథమిక దశ నుంచి చదువుల్లో మంచి ప్రతిభ కనబరుస్తూ వస్తోంది. ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి. భవిష్యత్తులో ఇంజనీర్ కావాలన్నదే తన ఆశయమని కన్నెమడుగు వేదశ్రీ చెబుతోంది. ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన వేదశ్రీని ఎంజీఎం కళాశాల డైరెక్టరు గుద్దూరు మయూర్, అధ్యాపకులతో పాటు పలువురు అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో టీఎంఆర్ ప్రభంజనం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ 2025 మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం, కొత్తగుంటలోని టీఎంఆర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకుగాను 982 మార్కులతో సత్తా చాటారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో కె.కీర్తన 982 /1000 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ఈ నాని 980 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 84మంది విద్యార్థులకు గాను 80మంది పాసై 95శాతం ఉత్తీర్ణత సాధించగా, మరో 21 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. సీనియర్ బైపీసీ ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించగా కె.చండీశ్వరి 932/1000 మార్కులతో బైపీసీలో టాపర్గా నిలిచారు. మరో 6మంది విద్యార్థులు 850కి పైగా మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం 470కు గాను బి.దీపిక 455 మార్కులతో టాపర్గా నిలవగా, మరో 11 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ రహంతుల్లాలు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అకార్పొరేట్ కళాశాలలకు దీటుగా తీర ప్రాంతంలో అత్యధిక మార్కులు, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న టీఎంఆర్ విద్యాసంస్థలు అత్యుత్తమ బోధనతో మరిన్ని మెరుగైన ఫలితాలకు కృషి చేయనున్నట్లు తెలిపారు.



## ఎస్.ఆర్ అకాడమీ ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శనివారం



విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక శ్రీనివాసపురం, రేణిగుంట బ్రాంచ్‌లోని ఎస్.ఆర్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి.మనోజ్ఞ 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారు. అలాగే సి.శ్రీ హర్షవర్ధన్ 985 మార్కులు,జి.పవన్ కళ్యాణ్ 985, వి.రూపశ్రీ 984,పి.వెంకట ప్రసాద్ 981 మార్కులు సాధించారు. అదేవిధంగా 950 మార్కులకు పైగా 40 మంది విద్యార్థులు సాధించారు.అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులలో ఎం.యుగంధర్ 470 మార్కులకు గాను 464 మార్కులు, సి.భాను ప్రకాష్ రెడ్డి 463,ఆదర్శ కుమార్ 461,బంగారం 461 మార్కులతో పాటు 45 మంది విద్యార్థులు 450కి పైగా మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. విద్యార్థినీ విద్యార్థులను తిరుపతి బ్రాంచ్ జోనల్ ఇంచార్జ్ ఎ.రమేష్,అకడమిక్ డీన్ ఎం.అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లు శ్రీనివాస్, సురేష్ అలాగే బోధన,బోధనేతల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## విజ్ఞాన జ్యోతి విద్యార్థుల ప్రతిభ

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ బోర్డ్ శనివారం విడుదల చేసిన ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల లో నగరంలోని స్థానిక కొంగారెడ్డిపల్లి నందు గల విజ్ఞాన జ్యోతి విద్యార్థులు అన్ని విభా గాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ జానకి రామ్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగం నందు చరణ్ రెడ్డి 460 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, రమ్య 360 మార్కులు సాధించారని, సీఈసీ విభాగం 500 మార్కులకు గాను శ్రీహరి 360 సాధించారని, సిఈసి ద్వితీయ సంవత్సరంలో క్రాంతి కరణ్ 770 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజన్, అకడమిక్ ఇంచార్జ్ హేమాద్రి రెడ్డి అభినందించారు.



## మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాలలో పలమనేరులోని మదర్ తెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలోనే పరీక్షా ఫలితాలలో అగ్రగామిగా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు తెలిపారు. రెండవ ఇంటర్ పరీక్షలలో2 ఎంపీసీ చదివిన జి. సాయి బృందా అనే విద్యార్థిని1000 మార్కులకు990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ర్యాంకు సాధించినది. ద్వితీయ బైపీసీ చదివిన పి.ధనలక్ష్మి 979 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచినది. ద్వితీయ ఎంఈసి చదివిన ఎస్. గౌసియా భాను 979 మార్కులు సాధించి టౌన్ టాపరుగా నిలిచినది.



# ఇంటర్ ఫలితాల్లో విశ్వసాయి విద్యార్థుల విజయకేతనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కేశవాయనగుంట లోని విశ్వసాయి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు.ఇందులో సీనియర్ ఇంటర్మీడియట్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం. మహమ్మద్ ఉమామమా 974 మార్కులు, డి.సంజన 968,ఎన్.చేతన 967 ఎం.శ్రీలక్ష్మి 962 మార్కులు సాధించారు.అలాగే 900 మార్కులు పైబడి 18 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం.గ్రీష్మ రెడ్డి 988,ఎన్.హర్షవర్ధన్ 984, వి.నవీన 981,పి.బేబీ షాలిని 979,ఏ.గోవర్ధన్ రెడ్డి 975,కె.ఫణీ యుద్దీన్ 975 మార్కులు సాధించారు. అలాగే 950 మార్కులకు పైబడి 42 మంది, 900 మార్కులు పైబడి 91 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను టీ.లిఖిత 465 మార్కులు, జె హర్ష సాయి 465,పి. జీవిత 462, ఏ.గోపికృష్ణ 461, ఎస్.కె.షాహిర్ 461,పివి.చందన 461, జి.పార్థసారథి 460, ఎస్.సుమయ్య 460 మార్కులు,450 మార్కులకు పైగా 22 మంది,400 మార్కులకు పైబడి 113 మంది విద్యార్థులు ప్రతిభను చాటారు.బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను యు.ప్రణతి 434 మార్కులు,టి.ఊహ 432,యు. జ్యోత్స్న 423, పి.మేధశ్రీ 421 మార్కులు, 400 మార్కులకు పైగా ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు అలాగే టీచింగ్ స్టాఫ్ అభినందించి ఇక ముందు కూడా పై చదువులలో ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించాలని శుభాభినందనలు తెలియజేశారు.

